ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్‌లోడ్ చేసుకోండి
DOWNLOAD


epaper.vaartha.com WWW.VAARTHA.COM
: fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
18-07-2025, శుక్రవారం

## నేడు నాగర్ కర్నూల్ జిల్లాకు సీఎం రేవంత్



**తెలంగాణ,జూలై 18 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు (జూలై 18) నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన కొల్లాపూర్ మండలంలోని జటప్రోలు గ్రామాన్ని సందర్శించనున్నారు. అక్కడ ఉన్న ప్రసిద్ధ మదనగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించనున్నారని అధికార వర్గాలు తెలిపాయి. యంగ్ ఇండియా స్కూల్‌కు శంకుస్థాపన జటప్రోలులో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు సీఎం రేవంత్ శంకుస్థాపన చేయనున్నారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా ఈ ప్రాజెక్టు ప్రారంభమవుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ స్కూల్ ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఆధునిక విద్య అందించే లక్ష్యంతో ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. మహిళలకు చెక్కుల పంపిణీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొని ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళా స్వయం సహాయక ఆర్థిక సాయంగా చెక్కులను పంపిణీ చేయ నున్నారు. ఈ పథకం ద్వారా మహిళలకు ఆర్థిక స్థిరత్వం, స్వావలంబనకు మద్దతుగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. రేవంత్ ప్రసంగంలో పలు అభివృద్ధి ప్రాజెక్టులపై ప్రకటనలు ఉండే అవకాశం ఉందని స్థానిక ప్రజాప్రతి నిధులు భావిస్తున్నారు.

## ఏపీలో నామినేటెడ్ పదవుల భర్తీ పై కసరత్తు ప్రారంభం



**ఆంధ్రప్రదేశ్‌లో,జూలై 18 :** ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ మార్కెట్ కమిటీల నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. తాజాగా నాలుగో విడతలో 66 ఏఎంసీలకు ఛైర్మన్‌లను నియమిస్తూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకాల్లో తెలుగుదేశం పార్టీకి 52, జనసేన పార్టీకి 9, భారతీయ జనతా పార్టీకి 4 పదవులు కేటాయించడం జరిగింది. ఈ నియామకాల్లో సామాజిక న్యాయాన్ని కచ్చితంగా పాటించారు. బీసీలకు 17, ఎస్సీలకు 10, ఎస్టీలకు 5, మైనార్టీలకు 5 ఛైర్మన్ పదవులు లభించాయి. ఈసారి మహిళలకు పెద్దపీట వేసినట్లు ప్రభుత్వం పేర్కొంది. మొత్తం 66 ఏఎంసీలలో 35 మంది మహిళలు ఛైర్మన్ గా నియమితులయ్యారు. ఇది రాష్ట్రంలో మహిళా సాధికారత దిశగా ప్రభుత్వ తీసుకున్న కీలక నిర్ణయంగా భావించబడుతోంది. ప్రభుత్వం ప్రోత్సాహం ఈ నియామకాల్లో పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం నియోజకవర్గానికి చెందిన కొల్లు పెద్దిరాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి సంస్థ ఛైర్మన్ గా నియమితులయ్యారు. ఆయన రెండేళ్ల కాలానికి ఈ పదవిలో కొనసాగనున్నారు. స్థానికంగా పార్టీకి సేవలందించిన నేతలకు గుర్తింపు ఇవ్వడం ద్వారా కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 218 వ్యవసాయ మార్కెట్ కమిటీ లు ఉన్నాయి. ఇప్పటివరకు నాలుగు విడతలుగా 181 కమిటీలకు ఛైర్మన్లను నియమించారు. మొదటి విడతలో 47, రెండో విడతలో 38, మూడో విడతలో 30, తాజాగా, నాలుగో విడతలో 66 కమిటీలకు నియామకాలు పూర్తయ్యాయి. ఇంకా 37 కమిటీలకు ఛైర్మన్‌ల నియామకం మిగిలి ఉంది. అవి కూడా త్వరలో ఖరారయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. పనిచేసిన నాయకులను ఒక్కో ఏఎంసీలో గౌరవ ఛైర్మన్‌గా స్థానిక ఎమ్మెల్యే ఉంటారు. కమిటీలో 20 మంది సభ్యులు నియమితులవుతారు. ఈ పదవుల కాలం సాధారణంగా ఒక సంవత్సరంగా నిర్ణయించబడుతుంది, అయితే అవసరమైతే ఇంకో సంవత్సరం పొడిగించే అవకాశం కూడా ఉంది. ఈ నియామకాల్లో ప్రజాభిప్రాయం ఆధారంగా ఎంపికలు చేసినట్టు ప్రభుత్వం తెలిపింది. టీడీపీ అధిష్టానం ఐవీఆర్‌ఎస్, ఆన్‌లైన్ ఫీడ్బ్యాక్, పార్టీ నెట్‌వర్క్‌ల ద్వారా సమాచారం సేకరించి, పార్టీకి నిజంగా పనిచేసిన నాయకులను ఎంపిక చేసింది. కూటమిలోని పార్టీల మధ్య సమన్వయంతో ఈ పదవులు కేటాయించబడ్డాయి. జనసేన, బీజేపీ పార్టీకి కూడా అనుగుణంగా పదవులు ఇచ్చి సామాజిక సమతుల్యతను పాటించారు.

## జగన్.. పోలీసుల్ని బెదరించడం సరికాదు పోలీసు అధికారుల సంఘం



**విజయవాడ, జూలై 18 :** విజయవాడ మాజీ సిఎం జగన్ డిఐజి స్థాయి అధికారులను మాఫియా డాన్లతో పోల్చడం అత్యంత దారుణమని రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస రావు అన్నారు. విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటివని అన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వహయాంలోనూ ఇదే పోలీసులు పనిచేసిన విషయం జగన్ మర్చిపోయారా అని ప్రశ్నించారు. చట్టబద్ధంగా, న్యాయ బద్ధంగా విధులు నిర్వహిస్తామన్న శ్రీనివాసరావు.. అభ్యంతరాలుంటే న్యాయస్థానాల ను ఆశ్రయించాలి. కాని, ఇష్టారీతిన ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. ఐపిఎ స్ సిథార్థ్ కౌశల్ వీఆర్‌ఎస్ పైన జగన్ చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని స్పష్టం చేశారు. పోలీసుల్ని బెదిరిం చడం సరికాదన్నారు.

## కొత్త గ్రామాల కోసం అభ్యర్థనలు పరిశీలిస్తున్న పంచాయతీరాజ్ శాఖ

**హైదరాబాద్:** రాష్ట్రంలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కొత్తగా గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయాలనే డిమాండ్ వస్తోంది. ఈ మేరకు పలు జిల్లాల్లో కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటుకు అభ్యర్థనలు వస్తున్నాయి. వాటిని పరిశీలించడానికి పంచాయతీరాజ్ శాఖ సమాయత్తం అవుతోంది. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోపుగా గ్రామ పంచాయతీల సంఖ్యపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అయితే రాష్ట్రంలో గత పంచాయతీ ఎన్నికలు జరిగినప్పటికీ కంటే ఇప్పుడు గ్రామ పంచాయతీల సంఖ్య తగ్గింది. మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో గ్రామాల

>> 2

## 11 స్టేషన్లలో పునరాభివృద్ధి పనుల పురోగతిపై సంతృప్తి

**హైదరాబాద్, జూలై 18 :** తెలంగాణలో సెమీకండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా ఆమోదం తెలపాలని కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నూతన ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణం, ప్రపంచ స్థాయి పరిశోధన, అభివృద్ధి కేంద్రాల తెలంగాణలో ఉన్నందున ప్రతిపాదిత అడ్వాన్స్డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజీ టెక్నాలజీస్ (ఏఎస్ఐపి) ప్రాజెక్ట్, మైక్రో ఎస్ఈడీ డిస్ప్లే ఫ్యాబ్ ప్రాజెక్ట్ క్రిస్టల్ మ్యాట్రిక్కు ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్



ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రైల్ భవన్లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ముచ్చెర్లలో హైటెక్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఏర్పాటుకు నిలీది 2.0 పథకం కింద తెలంగాణ వినతిని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రైల్వే బోర్డు రీజినల్ రింగు రోడ్డు సమీపంలో నూతన ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ పార్కు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజప్తి చేశారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. తెలంగాణలో రైల్వే అనుసంధానత పెంపు కోసం నూతన ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విజప్తి చేశారు. హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు కు సమాంతరం గా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టును ప్రతిపాదించామని, ఇందుకు రైల్వే బోర్డు ఇప్పటికే ఫైనల్ లొకేషన్ సర్వేకు అనుమతి ఇచ్చిందని సీఎం తెలిపారు. రూ.8 వేల కోట్ల విలువైన ఈ రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్ట్ కు త్వరగా అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. రీజినల్ రింగ్ రైలుతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అనుసంధానత పెరగడంతో పాటు హైదరాబాద్ నగరంలోని ప్రధాన స్టేషన్లలో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు రీజినల్ రింగు రైలు ప్రాజెక్టుతో గ్రామీణ పేదరికం తగ్గడంతో పాటు పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని సీఎం తెలిపారు.

>> 2

## సీమలో అరాచకశక్తులను అణిచేస్తాం : మంత్రి లోకేష్



**విజయవాడ, జూలై 18 :** రాయలసీమలో ఫ్యాక్షన్ బారినపడి నష్టపోయిన కుటుంబాలను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని మాట్లాడారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ధర్మవరం నియోజకవర్గం కామిరెడ్డిపల్లికి చెందిన దాసరి నరసింహులు టీడీపీ లో మొదటి నుంచి క్రియాశీలకంగా పనిచేస్తు న్నారు. దీంతో ప్రత్యర్థులు దారికాచి 2011లో ద్విచక్రవాహనంపై వెళ్తున్న బోయ నరసింహులు సహాఅతని కుమారుడు, కుమార్తెను దారుణంగా హత్య చేయడం సంచలనం సృష్టించింది. ఫ్యాక్షన్ బారిన పడి బోయ నరసిం హులు కుటుంబం ఎంతో నష్టపోయింది. అప్పట్లో పార్టీ అధినేత చంద్రబాబు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

>> 2

## కాళ్ల సిరల వ్యాధితో బాధపడుతున్న డొనాల్డ్ ట్రంప్

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాళ్ల సిరల వ్యాధితో బాధపడుతున్నట్టు వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ వెల్లడించారు. ఇటీవల ఆయన చీలమండ వద్ద వాపు రావడంతో వైద్య పరీక్షలు నిర్వహించగా ఈ సమస్య గుర్తించబడింది. అయితే, ఇది ప్రాణాలకు ముప్పు కలిగించే పరిస్థితి కాదని ఆమె స్పష్టం చేశారు. తరచూ హస్తలాఘవంతో ఏర్పడిన సమస్య కరోలిన్ లీవిట్ పేర్కొన్న వివరాల ప్రకారం, ట్రంప్ తరచూ ప్రజలతో షేక్‌హ్యాండ్స్ చేయడం, అలాగే ఆస్పిరిన్ తరచూ వాడటం వల్ల ఈ రక్త నాళాల సమస్య తలెత్తినట్లు డాక్టర్లు భావిస్తున్నారు. ఈ వాపు వల్ల కొంత అసౌకర్యం ఉన్నా, ప్రస్తుతానికి ఆయన ఆరోగ్యపరంగా నిలకడగానే ఉన్నారు.**

ఆందోళన అవసరం లేదు : వైట్‌హౌస్ వైద్యులు అందిస్తున్న నిఘా మరియు చికిత్సతో ట్రంప్ ఆరోగ్య పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని వైట్‌హౌస్ తెలిపింది. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. తగిన విశ్రాంతి, మందులు తీసుకుంటూ ట్రంప్ తన దినచర్యను కొనసాగిస్తున్నారని లీవిట్ తెలిపారు.



## రెండు రాష్ట్రాల జల వివాదాల పై ఎన్డీఏ ప్రభుత్వం తొలి విజయం : కేంద్రమంత్రి

**జమ్మికుంట, జూలై 18 :** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇరు రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదాలపై కేంద్ర ప్రభుత్వం జలశక్తి శాఖ ఆధ్వర్యంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేయడం భారత ప్రభుత్వ తొలివిజయమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్కుమార్ అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవిణీ కేంద్రంలో టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల కార్యక్ర మానికి విచ్చేసిన కేంద్ర మంత్రి సంజయ్ కుమార్ విలేకరుల సమావేశంలో ఆసక్తికరమైన అంశాలను వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వానికి రెండు రాష్ట్రాలు సమానమే ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి ఇరు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాలను కేంద్ర ప్రభుత్వం సామరస్యంగా పరిష్కరించుకోవాలన్న అభిమతంతో ముందుకు సాగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి రెండు రాష్ట్రాలు సమానమేనని, ఎవరిపై ఎక్కువ, తక్కువ మక్కువలు లేవని బండి సంజయ్కుమార్ స్పష్టం చేసారు. గతంలో బిఆంఎస్ ప్రభుత్వం ఏపి ప్రభు త్వంతో రహస్య ఒప్పందాలు కుదుర్చుకుని కృష్ణ నీటి జలాలను తాకట్టు పెట్టిందని బండి సంజయ్ కుమార్ తీవ్రంగా ఆరోపించారు. కాళేశ్వరంలో ఏస్థాయిలో అవినీతి జరిగిందో.. అధికారుల ఆక్రమ ఆస్తులే నిదర్శనమని బండి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ కుటుంబం భారీ తీవ్రంగా దుయ్యబట్టారు. కేంద్రం ఇరు రాష్ట్రాల సమావేశం ప్రభుత్వ విజయం ఇరు రాష్ట్రాల మధ్య ఏళ్ల తరబడి నెలకొన్న జల వివాదాలను సమరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలన్న ఉద్దేశంతో కేంద్రం ఇరు రాష్ట్రాల సమావేశం ప్రభుత్వ విజయం అన్నారు. ఇరు నారులు వేరు వేరు ఎజెండాలతో సమావేశానికి హాజరయ్యారని, అయినప్పటికి ఆయా ఎజెండాలోని అంశాలపై నిపుణులు ఉన్నతాధికారులతో కేంద్ర ప్రభుత్వం ఎక్స్పర్ట్ కమిటీని నియమించిందన్నారు. కేంద్రం జలవివాద విషయంలో పెద్దన్న పాత్ర పోషిస్తుందని సిఎం రేవంత్రెడ్డి చేసిన వ్యాఖ్యలను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పూర్తిగా స్వాగతిస్తున్నానన్నారు.



## ఓబీసీల రిజర్వేషన్ల కై సిఫార్సు చేయండి

**గుంటూరు :** జాతీయస్థాయిలో జరుగే జనగణనతో పాటే సమగ్ర కులగణన జరుపుటకు సంబంధించిన విధి విధానాలతో పాటు, చట్టసభలలో ఓబీసీలకు జనాభా దామాషా మేరకు రిజర్వేషన్ల కై కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాల్సిందిగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు తెలియజేశారు. ఈరోజు వారు మేరకు పలువురు బీసీ నాయకులతో కలిసి, బిజెపి రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సమక్షంలో జాతీయ బీసీ కమిషన్ ఛైర్మన్ హన్స్ గంగారాం అహిర్ కు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. అనాదిగా రాజ్ సామాజిక అన్యాయానికి ఆర్థిక దోపిడీకి గురైన ఓబీసీల సాధికారితకు పలు డిమాండ్ల అమలుకై కేంద్రానికి సిఫారసు చేయాల్సిందిగా అందులో కోరారు. బీసీ మహిళకు సబ్ కోటా బీసీ మహిళకు సబ్ కోటానిస్తూ, మహిళా రిజర్వేషన్ చట్టానికి సవరణ చేసి అమలు చేయాలని కోరారు. ప్రపంచీకరణ ఆర్థిక సరళీకరణ విధానాల నేపథ్యంలో ప్రభుత్వ రంగం కంటే ప్రైవేటు రంగమే అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న క్రమంలో, ఓబీసీ (వీతీది) లకు ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్లను అమలు జరపాలని కోరారు. ఇంకా కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, ఓబిసి సబ్ ప్లాన్ రూపొందించి, ఆ మేరకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని వారు కోరారు. ఇంకా వారు క్రిమిలేయర్ ఎత్తేయాలని, ఓబీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో



రిజర్వేషన్లు కేటాయించాలని, ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని, మండల సిఫారసులన్నింటినీ సక్రమంగా అమలు పరచాలని కోరారు. ఈ డిమాండ్లన్నింటినీ కేంద్ర ప్రభుత్వం ఒప్పించుటకు తమ పరపతిని వినియోగించాలని శంకరరావు కమిషన్ ఛైర్మన్ గంగా రామ్ కు విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమార క్రాంతి కుమార్, ఆమోదించి, అమలు జరిపేలా రాష్ట్ర నాయకులు కేసన కోటేశ్వరరావు, విష్ణు, పలువురు బీసీ నాయకులు పాల్గొని ఛైర్మన్ గంగారాము ఘనంగా హంసరాజ్ సత్కరించారు.

## వైభవంగా ఇందిరా మహిళా శక్తి సంబురాలు



**హైదరాబాద్ :** ఇందిరా మహిళా శక్తి సంబురాలు రాష్ట్ర వ్యాప్తంగా ఉత్సవాన్ని తలపిస్తున్నాయి. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో వినూత్న కార్య క్రమాలతో మహిళా స్వయం సహాయక బృం దాలు సంబురాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. దీంతో ఇందిరా మహిళా శక్తి సంబురాలు బతుకమ్మ వేడులకు తలపిస్తున్నాయి. ప్రతి నియోజకవర్గంలో వేల సంఖ్యలో మహిళా సభ్యులు పాల్గొంటు తమకు దక్కిన గౌరవాన్ని చాటుతున్నారు. ఆర్థిక విజయాలు సాధించిన మహిళ సంఘాలు మంత్రుల నుంచి సన్మానాలు అందుకున్నాయి. ఈ సంబురాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొంటు వడ్డీ చెక్కులను పంపిణి చేస్తున్నారు. మహిళా శక్తిని అభినందిస్తూ, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన కార్యక్రమాలను వివరిస్తున్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేస్తున్నారు. మహిళా సంఘాలచే నిర్వహించబడే ఆర్టీసీ నూతన

>> 2

# సీమలో అరాచకశక్తులను అణిచేస్తాం : మంత్రి లోకేష్

>> ఇప్పుడు మృతుడి కుటుంబ సభ్యులను ఉండవల్లి,చిన్నారిని లోకేష్ నివాసానికి ఆహ్వానించిన మంత్రి నారా లోకేష్, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మృత్యుంజయ ఆప్యాయంగా మంత్రి పలకరించారు. ఆనాటి ఫ్యాక్షన్ హత్యా ఘటనలో రెండు నిలల చిన్నారి మృత్యుంజయుడిగా బయటపడ్డాడు. సదరు బాలుడిని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆప్యాయంగా పలకరించారు. చదువు వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకుని ఉన్నతస్థాయికి వెళ్లాలని, తాను కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని తమ యోగక్షేమాలు వాకబు చేయడం పట్ల బోయ నరసింహులు కుటుంబసభ్యులు మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగా ఇందిరా మహిళా శక్తి సంబురాలు

>> అద్దెబస్సులను, వివిధ వ్యాపారాల ప్రారంభోత్సవాలు చేస్తూ మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నారు. మహిళా శక్తి ఈ సంబురాల్లో భాగంగా మహిళల విజయగాథలు, ప్రభుత్వ ప్రోత్సాహంతో సాగిస్తున్న వ్యాపారాలు, పొందుతున్న ఆదాయం, తమ వ్యాపార అనుభవాలను వేది కలపై వివరించారు. వేల కోట్ల రూపాయల రుణ సదుపాయం కల్పించడంతో పాటు అన్ని వ్యాపారాల్లో తమ కు అవకాశం కల్పిస్తున్న ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 7 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జోరుగా సాగిన ఇందిరా మహిళా శక్తి సంబురాలు శుక్రవారంతో ముగియనున్నాయి. పది రోజుల పాటు నియెజకవర్గాల్లో మహిళా కనిపించింది. ఇందిరా మహిళా శక్తి ఉత్సవాలు మహిళా సాధికారతకు వేదికగా నిలిచాయి. ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో భాగంగా ఈ దఫా మహిళా సంఘాలకు రూ.344 కోట్ల ను ప్రభుత్వం చెల్లించింది. ఇందులో గ్రామీణ మహిళ సంఘాలకు రూ.300 కోట్లు, పట్టణ మహిళా సంఘాలకు రూ.44 కోట్ల చెల్లింపులు చేసింది.

## కొత్త గ్రామాల కోసం అభ్యర్థనలు పరిశీలిస్తున్న పంచాయతీరాజ్ శాఖ

>> విలీనమైన నేపథ్యంలో గతంలో కంటే ప్రస్తుతం గ్రామాల సంఖ్య తగ్గింది. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణలో స్థానిక ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు ఊపందుకున్నాయి. తాజాగా ప్రభుత్వం లోకల్ ఎలక్షన్లను సెప్టెంబర్ 30, 2025 నాటికి పూర్తి చేయాలని భావిస్తోంది. ఈ మేరకు రాష్ట్రంలో 31 జిల్లా పరిషత్తు(జెడ్పిలు), 566 జెడ్పీటీసీలు, ఎంపీపీ స్థానాలు ఉన్నాయని.. వాటితో పాటు 5,773 ఎంపీటీసీ స్థానాలను



అధికారులు ఖరారు చేశారు. రాష్ట్రంలో 12,778 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో 1,12,694 వార్డులు ఉన్నట్లుగా లెక్క తేల్చారు. ఆ లెక్కల ప్రకారమే స్థానిక ఎన్నికలను నిర్వహిస్తామని పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ సృజన కూడా స్పష్టం చేశారు. అయితే 2019 ఎన్నికలతో పోలిస్తే, జెడ్పీటీసీ సీట్లు 539 నుంచి 566కి పెరిగాయి. జిల్లా పరిషత్ల సంఖ్య 32 నుంచి 31కి తగ్గింది. ఎంపీటీసీ సీట్లు 5,817 నుంచి 5,773కు తగ్గాయి. ఇందుకు కారణం 71 గ్రామ పంచాయతీలు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్తోపాటు ఇతర మున్సిపాలిటీలు, నూతనంగా ఏర్పడిన మున్సిపల్ కార్పొరేషన్లలో విలీనం అవ్వడమే. ఈ నేపథ్యంలోనే పంచాయతీ ఎన్నికలపై మరో కీలక అప్డేట్ వచ్చింది. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే లోపు కొన్ని గ్రామాలు, వార్డుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. కొత్త గ్రామాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి పెద్ద ఎత్తున అభ్యర్థనలు వస్తుండటంతో వాటిని పరిశీలించి ఓ నిర్ణయం తీసుకోబోతున్నట్లుగా తెలుస్తోంది. ఒకవేళ అదే జరిగితే పంచాయతీ ఎన్నికల నోటిపికేషన్ వచ్చే లోపు రాష్ట్రంలో ప్రస్తుతం ప్రకటించిన గ్రామాల సంఖ్య కంటే అదనంగా పెరిగే అవకాశం ఉన్నటు తెలుస్తోంది.

## వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డికి సుప్రీంకోర్టులో ఊహించని ఎదురుదెబ్బ

**ఆంధ్రప్రదేశ్‌లో, జూలై 18 :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మిథున్ రెడ్డికి భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో ఊహించని పరిణామం ఎదురైంది. లిక్కర్ స్కాంలో సంబంధమున్నట్లు ఆరోపణల నేపథ్యంలో ఆయన కోరిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఏపీ హైకోర్టు తీర్పుపై అప్పీల్ మిథున్ రెడ్డి గతంలో ఇదే కేసులో ఏపీ హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేసినప్పటికీ, హైకోర్టు కూడా ఆయన అభ్యర్థనను తిరస్కరించింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టుకు వెళ్లినా, అక్కడ కూడా బెయిల్ విషయంలో ఊరట దక్కలేదు. సుప్రీంకోర్టు స్పష్టత – సరెండర్‌కు గడువు అవసరం లేదు బెయిల్ విషయంలో మాత్రమే కాకుండా, సరెండర్‌కు గడువు ఇవ్వాలని చేసిన అభ్యర్థన పైనా న్యాయస్థానం విముఖత వ్యక్తం చేసింది. ఇదే సమయంలో, మిథున్ రెడ్డి బెయిల్ కోసం దాఖలు చేసిన పిటిషన్‌ను పూర్తిగా కొట్టివేస్తూ, సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. లుకౌట్ సర్క్యూలర్ ఈ కేసులో మిథున్ రెడ్డి కీలక నిందితుడిగా ఉండటంతో, విచారణ నుంచి తప్పించుకోకుండా ఉండేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం ముందస్తుగా చర్యలు తీసుకుంది. లుకౌట్ సర్క్యూలర్ జారీ చేస్తూ, విదేశాలకు వెళ్లాలంటే అనుమతి తీసుకోవాలన్న నిబంధనను విధించింది. ఇది ఆయనపై నిఘా కొనసాగుతున్నదనడానికి మరో సూచనగా పరిగణించవచ్చు. లిక్కర్ స్కాంలో మిథున్ రెడ్డి – నాలుగవ నిందితుడిగా లిక్కర్ కుంభకోణానికి సంబంధించి నమోదు చేసిన కేసులో మిథున్ రెడ్డి నాలుగవ నిందితుడిగా ఉన్నట్టు ఇప్పటికే పోలీసులు స్పష్టం చేశారు. ఈ కుంభకోణంలో పలు రాజకీయ నేతల పేర్లు కూడా తలెత్తడం, రాజకీయంగా ఈ వ్యవహారం మరింత ఉద్రిక్తతకు దారి తీస్తోంది.





## లిక్కర్ స్కామ్.. మాజీ సీఎం భూపేశ్ భగేల్ ఇంట్లో ఈడీ దాడులు

**ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేశ్** భగేల్ నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు సోదాలు నిర్వహించారు. భూపేశ్ భగేల్ కుమారుడు చైతన్య భగేల్‌కు లిక్కర్ స్కామ్‌తో సంబంధాలు ఉన్నాయని ఆరోపణలు రావడంతో ఈ తనిఖీలు జరిగాయి. లిక్కర్ స్కామ్ ద్వారా వచ్చిన అక్రమ సొమ్మును చైతన్య భగేల్ మనీలాండరింగ్ చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో, దుర్గ్ జిల్లాలోని బిలాయి పట్టణంలో ఉన్న భగేల్ నివాసానికి ఈడీ అధికారులు చేరుకున్నారు. భూపేశ్ మరియు చైతన్య ఇద్దరూ ఒకే ఇంట్లో నివసిస్తున్నారు. ఇదిలా ఉండగా, మార్చి 10న కూడా వీరి నివాసంలో ఈడీ సోదాలు నిర్వహించడం గమనార్హం. ఈ దాడులు ఛత్తీస్‌గఢ్ రాజకీయాల్లో మరోసారి ప్రకంపనలు సృష్టించాయి. భూపేశ్ భగేల్ స్పందన: రాజకీయ కక్ష సాధింపు ఆరోపణలు ఈడీ దాడులపై భూపేశ్ భగేల్ ఎక్స్ (గతంలో ట్విట్టర్) వేదికగా తీవ్రంగా స్పందించారు. ఈరోజు అసెంబ్లీ సమావేశాలకు చివరి రోజని, రాయ్‌గఢ్ జిల్లాలోని తమ్నార్ తహసిల్‌లో అదానీ గ్రూపు బొగ్గు గని కోసం చెట్లను విచక్షణారహితంగా నరికేస్తున్నారని, ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించకుండా ఆపడానికే తన ఇంటికి ఈడీని పంపారని ఆయన మండిపడ్డారు. ఈ దాడులు రాజకీయ కక్ష సాధింపు చర్యలలో భాగమేనని, తనను మరియు తన కుటుంబాన్ని భయపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈడీ దాడుల వెనుక కేంద్ర ప్రభుత్వ ప్రేరణ ఉందని, తనను నిశ్శబ్దం చేయడానికే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్ లిక్కర్ స్కామ్: రూ. 2,100 కోట్ల లాభం, అరెస్టులు, ఆస్తుల అటాచ్‌మెంట్ ఛత్తీస్‌గఢ్ లిక్కర్ సిండికేట్ ద్వారా సుమారు రూ. 2,100 కోట్ల అక్రమ లాభం చేకూరినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో ఇప్పటికే పలువురిని అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో మాజీ మంత్రి కవాసి లక్మాతో పాటు పలువురు రాజకీయ నాయకులు మరియు ఉన్నతాధికారులు ఉన్నారు. ఇప్పటి వరకు ఈ కేసులో 205 ఆస్తులను అటాచ్ చేసినట్లు ఈడీ తెలిపింది. ఈ స్కామ్ 2019 నుండి 2022 మధ్య కాలంలో జరిగిందని ఈడీ వెల్లడించింది. ఈ స్కామ్‌లో మనీలాండరింగ్ జరిగిందని, ప్రభుత్వ ఆదాయానికి భారీగా నష్టం వాటిల్లిందని ఈడీ అధికారులు ఆరోపిస్తున్నారు. ఈ దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది, భవిష్యత్తులో మరిన్ని అరెస్టులు మరియు ఆస్తుల అటాచ్‌మెంట్‌లు జరిగే అవకాశం ఉంది.

# సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు ఆమోదం తెలపండి

>> హైదరాబాద్ డ్రైపోర్ట్ నుంచి బందరు ఓడరేవు కు అనుసంధానంగా రైలుమార్గం మంజూరు చేయాలని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ను సీఎం రేవంత్ కోరారు. ఔషధాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఫుడ్ ప్రాసెసింగ్ ఉత్పత్తుల ఎగుమతులకు ఈ మార్గం దోహదపడుతుందని సీఎం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ రాష్ట్రంలో రైల్వే ఆపరేషన్స్ ను మరింత సమర్థంగా నిర్వహిం చేందుకు కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి సీఎం అశ్వినీ వైష్ణవ్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజప్తి చేశారు. ప్రయాణికులకు భద్రత, వేగవంతమైన సేవలు అందించేందుకు కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. వంద శాతం రైల్వే శాఖ వ్యయంతో మంజూరు చేయాలని తెలంగాణలో వివిధ ప్రాంతాల అనుసంధానత, పారిశ్రామిక, వ్యవసాయక ఎగుమతులు, దిగుమతుల కోసం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నూతన రైలు మార్గాలు మంజూరు చేయాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజప్తి చేశారు. ఇందులో భాగంగా వికారాబాద్‌కృష్ణా (122 కి.మీ. అంచనా వ్యయం రూ.2,677 కోట్లు, కల్వకుర్తిమాచర్ల (100 కి.మీ. అంచనా వ్యయం రూ.2 వేల కోట్లు, డోర్నకల్ గద్వాల (296 కి.మీ. అంచనా వ్యయం రూ.6,512 కోట్లు), డోర్నకల్‌మిర్యాలగూడ (97 కి. మీ. అంచనా వ్యయం 2,184 కోట్లు) మార్గాలను వంద శాతం రైల్వే శాఖ వ్యయంతో మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. సమావేశంలో ఎంపీలు పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, రామసహాయం రఘురాంరెడ్డి, సురేశ్ షెట్కార్, రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, ఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాబర్ట్ వద్రాను పదేళ్లుగా కేంద్రం వేధిస్తున్నది : రాహుల్

**రాబర్ట్ వద్రాపై ఈడీ** (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన నేపథ్యంలో, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. ఆయన ప్రకటనలో కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా వద్రాను రాజకీయ పరిభాషలో వేధిస్తున్నదని ఆరోపించారు. హర్యానాలోని శికోపూర్‌లో జరిగిన భూ లావాదేవీల కేసులో రాబర్ట్ వద్రాపై గురువారం ఈడీ ఛార్జ్‌షీట్ దాఖలు



చేసిన విషయం తెలిసిందే. ఎటువంటి దర్యాప్తునైనా ఎదుర్కోవడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. తన సోదరి ప్రియాంకా గాంధీతో పాటు ఆమె కుటుంబం ఆ విచారణను ఎదుర్కొంటుందన్నారు. పదేళ్లుగా రాబర్ట్ వద్రాను వెంటాడుతున్నారని, దానిలో భాగంగానే తాజాగా ఛార్జ్‌షీట్ దాఖలు చేసినట్లు రాహుల్ గాంధీ తన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. రాజకీయ కక్షతో కూడిన వేధింపులు జరుగుతున్నాయని, ఈ సమయంలో తాను రాబర్ట్, ప్రియాంకా, వారి పిల్లలకు అండగా నిలుస్తున్నట్లు రాహుల్ గాంధీ తెలిపారు. సత్యం ఎప్పటికీ వర్ధిల్లుతుందని కాంగ్రెస్ నేత పేర్కొన్నారు. అప్రతిష్టపాలు చేసేందుకే .. గాంధీ కుటుంబాన్ని అప్రతిష్టపాలు చేసేందుకే మోదీ సర్కారు తప్పుడు ఆరోపణలు చేస్తున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేత , రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్ తెలిపారు. వద్రాకు వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలు లేవని, వందలాది గంటల ప్రశ్నించినా ఫలితం లేదని, కానీ ప్రభుత్వం మాత్రం మళ్లీ మళ్లీ అదే ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు. రాజకీయ దురుద్దేశంతో చేస్తున్న ఆరోపణలను ధైర్యంగా ఎదుర్కొనున్నట్లు ఆయన చెప్పారు. ఏదో ఒక రోజు నిజం బయటకు వస్తుందని ఆయన అన్నారు. శికోపూర్‌లో ఉన్న 3 ఎకరాల భూమిని అప్పటి ప్రభుత్వం వద్రాకు 7 కోట్లకు అమ్మింది. కానీ ఆ తర్వాత స్వల్ప వ్యవధిలోనే వద్రా కంపెనీ అదే భూమిని 58 కోట్లకు అమ్ముకున్నది. భూ లావాదేవీల్లో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి.

## స్వర్ణ దేవాలయంపై పేలుళ్ల బెదిరింపు కేసులో శుభం దూబే అరెస్ట్



పంజాబ్‌లోని అమృత్‌సర్ పట్టణంలో ఉన్న స్వర్ణ దేవాలయానికి ఈ మధ్య ఓ ప్రమాదకరమైన బెదిరింపు మెయిల్ వచ్చింది. ఈమెయిల్స్‌లో దేవాలయాన్ని పేల్చివేస్తామంటూ హెచ్చరికలు వచ్చాయి. స్వర్ణ దేవాలయాన్ని పేల్చివేస్తామంటూ వస్తున్న బెదిరింపులకు చెందిన కేసులో పోలీసులు ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను అరెస్టు చేశారు. బెదిరింపు ఈమెయిల్స్ చేసిన అనుమానితుడిని శుభం దూబేగా గుర్తించారు. అతని స్వస్థలం ఫరిదాబాద్. పోలీసు కమీషనర్ గురుప్రీత్ సింగ్ బుల్లార్ దీనిపై ప్రకటన చేశారు. పాక్షికంగా సక్సెస్ సాధించినట్లు ఆయన చెప్పారు. ప్రశ్నించే నిమిత్తం అతన్ని కస్టడీలోకి తీసుకున్నట్లు కమీషన్ వెల్లడించారు. దూబేకు చెందిన ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్లను సీజ్ చేశారు. వాటిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. జూలై 14వ తేదీ నుంచి శిరోమని గురుద్వారా ప్రబంధక్ కమిటీకి ఆరు సార్లు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. గోల్డెన్ టెంపుల్ ను పేల్చివేస్తామని బెదిరించారు. ఈ నేపథ్యంలో పోలీసులు భద్రతను పెంచారు. ఈ కేసు విచారణ కేంద్ర దర్యాప్తు సంస్థలు కూడా భాగస్వామ్యమైనట్లు బుల్లార్ తెలిపారు. కొన్ని సాఫ్ట్‌వేర్ కంపెనీలతో అనుమానితుడికి లింకు ఉన్నట్లు తెలుస్తోంది.

## జడ్జీల కమిటీ నివేదికను సవాల్ చేసిన జస్టిస్ యశ్వంత్ వర్మ

**జస్టిస్ యశ్వంత్ వర్మ :** ఇంట్లో క్యాష్ దొరికిన కేసులో.. జడ్జీల కమిటీ ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ అలహాబాద్ హైకోర్టు జస్టిస్ యశ్వంత్ వర్మ ఇవాళ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎటువంటి ఆధారాలు లేకుండానే దర్యాప్తు చేపట్టారని ఆయన ఆరోపించారు. ఇన్‌హౌజ్ కమిటీ ఇచ్చిన నివేదికను ఆయన సవాల్ చేశారు. ఢిల్లీ హైకోర్టు జడ్జిగా పనిచేస్తున్న సమయంలో మార్చి 14వ తేదీన అతని ఇంటిలో భారీగా నోట్ల కట్టలు బయటపడిన వచ్చిన విషయం తెలిసిందే. పంజాబ్, హర్యా హైకోర్టు చీఫ్ జస్టిస్ శీల్ నాగు, హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ జీఎస్ సంధవాలియా, కర్నాటక హైకోర్టు జస్టిస్ అను శివరామన్‌తో కూడిన కమిటీ ఓ నివేదికను మే 4వ తేదీన రిలీజ్ చేసింది. రాజ్యాంగ వ్యతిరేకం జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంటి స్టోర్‌రూమ్‌లో క్యాష్ ఉన్నట్లు ఆ కమిటీ పేర్కొన్నది. ఆ రిపోర్టు ఆధారంగా వర్మను తొలగించాలని అప్పటి సీజేఐ సంజీవ్ ఖన్నా మే 8వ తేదీన రాష్ట్రపతి, ప్రధానిని కోరారు. తనను తొలగించాలని జస్టిస్ ఖన్నా చేసిన ప్రతిపాదన రాజ్యాంగ వ్యతిరేకమని జస్టిస్ వర్మ తన పిటీషన్‌లో తెలిపారు. జడ్జీలపై జరిగిన ఇన్‌హౌజ్ దర్యాప్తు తీరును జస్టిస్ వర్మ ప్రశ్నించారు. సమాంతర రాజ్యాంగ వ్యవస్థను క్రియేట్ చేసి విచారణ సాగించినట్లు జస్టిస్ వర్మ ఆరోపించారు. 1968 జడ్జీల రక్షణ చట్టం ప్రకారం ఇన్‌హౌజ్ దర్యాప్తు జరగలేదని ఆయన పేర్కొన్నారు. అధికారిక ఫిర్యాదు లేకుండానే విచారణ చేపట్టడం అక్రమమని ఆయన అన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండానే తనపై ఆరోపణలు చేసినట్లు చెప్పారు. జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో మార్చి 14వ తేదీ రాత్రి 11.35 నిమిషాలకు అగ్నిప్రమాదం జరిగింది. అప్పుడు ఆయన ఢిల్లీ హైకోర్టు జడ్జీగా ఉన్నారు. ఆయన స్టోర్‌రూమ్‌లో జరిగిన అగ్నిప్రమాదాన్ని ఆర్పేందుకు ఫైరింజన్లు అక్కడకు చేరుకున్నాయి. 15 నిమిషాల్లోనే ఆ మంటల్ని ఆర్పేశారు. అయితే ఆ స్టోర్‌రూమ్ నుంచి గుర్తు తెలియని నగదును రికవరీ చేశారు. మంటల్లో కాలిపోతున్న నోట్ల కట్టలకు చెందిన ఓ వీడియో కూడా బయటకు వచ్చింది. దీంతో జస్టిస్ యశ్వంత్ వర్మ అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆరోపణల నేపథ్యంలో జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేశారు.



## టీడీపీకి రాజీనామా చేసిన అశోక్ గజపతిరాజు

### తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు.

**జూలై 18 :** గోవా గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించబోతున్న నేపథ్యంలో, పార్టీకి తన ప్రాథమిక సభ్యత్వంతో పాటు రాజకీయ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. గోవా గవర్నర్‌గా ఎంపిక.. ఆ తర్వాతి చర్యలు ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆయనను గోవా గవర్నర్ గా నియమించింది. త్వరలోనే గోవా గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టబోతున్నట్లు పేర్కొన్నారు. ఈ పరిణామం నేపథ్యంలో తనకు ఇప్పటివరకు అనేక అవకాశాలు కల్పించిన టీడీపీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ, టీడీపీ పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు చంద్రబాబు నాయుడు, పల్లా శ్రీనివాసరావులకు రాజీనామా లేఖ పంపారు. ఎన్టీఆర్ హయాంనుంచి రాజకీయ యాత్ర దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ హయాం నుంచి ఇప్పటి వరకు



టీడీపీలో పనిచేసేందుకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఏడు సార్లు ఎమ్మెల్యే..ఎంపీగా ఒకసారి బాధ్యతలు అశోక్ గజపతి రాజు టీడీపీలో సీనియర్ నేత. విజయనగరం అసెంబ్లీ నియోజవర్గం నుంచి ఏడుసార్లు ఎమ్మెల్యేగా, విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీగా ఒకసారి గెలుపొందారు. అశోక్ గజపతి రాజు తన తండ్రి పీవీజీ రాజు బాటలోనే రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. అశోక్ గజపతి రాజు తొలిసారిగా 1978లో జనతా పార్టీ అభ్యర్థిగా ఏపీ శాసనసభకు ఎన్నికయ్యారు. ఎన్టీఆర్ టీడీపీని స్థాపించినప్పటి నుంచి అశోక్ గజపతి రాజు పార్టీలో కొనసాగుతున్నారు. 1983లో టీడీపీ నుంచి పోటీ చేసిన అశోక్ గజపతిరాజు రెండవసారి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఆ తర్వాత 1985, 1989, 1994, 1999 ఎన్నికల్లో కూడా విజయనగరం నుంచి విజయం సాధించారు. అయితే, 2004లో అశోక్ గజపతిరాజు ఓటమి పాలయ్యారు. కానీ, 2009లో తిరిగి అక్కడి నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఉమ్మడి ఏపీలో మంత్రిగా కూడా పనిచేశారు. గౌరవంగా ముగిసిన ప్రస్థానం 2014లో విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి విజయం సాధించిన అశోక్ గజపతి రాజు ఎన్డీయే ప్రభుత్వంలో కేంద్ర పౌర విమానయాణ శాఖ మంత్రిగా చేశారు. 2018లో ఎన్డీయే నుంచి టీడీపీ బయటకు వచ్చేవరకు ఆయన కేంద్ర మంత్రిగా కొనసాగారు. 2019 ఎన్నికల్లో విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి మరోసారి బరిలో నిలిచిన ఆయన స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. కుటుంబ రాజకీయాల్లో వారసత్వం అదే సమయంలో విజయనగరం అసెంబ్లీ స్థానం నుంచి అశోక్ గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు బరిలోకి దిగి ఓడిపోయారు. అయితే, 2024 ఎన్నికల్లో విజయనగరం నుంచి బరిలో అదితి గజపతిరాజు విజయం సాధించారు.

## కర్ణాటక ముఖ్యమంత్రికి క్షమాపణ చెప్పిన మెటా సంస్థ..ఎందుకంటే?

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇటీవల మెటా సంస్థపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కారణం ప్రముఖ సినీనటి బి. సరోజాదేవి మృతిపై సీఎంఓ విడుదల చేసిన కన్నడ సంతాప సందేశాన్ని, మెటా ఫేస్‌బుక్ ఆంగ్లంలో తప్పుడు విధంగా అనువదించడమే. ఆ అనువాదం సరిగ్గా కాకపోవడంతో సీఎం తీవ్రంగా స్పందించారు. ఇటువంటి తప్పిదాలు ప్రజల్లో గందరగోళాన్ని కలిగించే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. మెటా కంపెనీ స్పందన : క్షమాపణలు తెలుపుతున్నాం" ఈ వివాదానికి సంబంధించి తాజాగా మెటా ప్రతినిధులు స్పందించారు. అనువాదంలో ఏఐ టూల్ మిషన్ తప్పిదం వల్ల ఇలా జరిగిందని సంస్థ ఫేస్‌బుక్‌లో పేర్కొంది. కచ్చితమైన అనువాదాన్ని అందించేందుకు కృషి చేస్తామని తెలిపింది. ఏఐ సాంకేతికతను మెరుగుపరచుకునే ప్రాసెస్‌లో ఉన్నామని, ఇందులో భాగంగానే తప్పిదం జరిగిందని మెటా వివరించింది.



## భాను వ్యాఖ్యలపై రోజా ఆగ్రహం



**మాజీ మంత్రి :** నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి ఆర్కే రోజా తీవ్రంగా స్పందించారు. తనపై అనుచితంగా వ్యాఖ్యానించిన గాలి భాను ప్రకాష్ పై తగిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. దీనికి సంబంధించి ఆమె జాతీయ మహిళా కమిషన్‌తో పాటు, ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్‌కు కూడా అధికారికంగా ఫిర్యాదు చేశారు. రూ. 2 వేల వ్యాఖ్యపై తీవ్ర అభ్యంతరం రూ. 2 వేలు ఇస్తే రోజా ఏ పని అయినా చేసేది.
అలాంటి రో జా ఇప్పుడు రూ. 2 వేల కోట్లను సంపా దించిం ది" అనే ప్రకటనతో తనపై గాలి భాను మాట్లా డిన తీరును రోజా తీవ్రంగా తప్పుబ ట్టారు. ఈ వ్యాఖ్యలు తన వ్యక్తిత్వాన్ని హీనంగా చూపించ డమే కాకుండా, మహిళల హక్కులపై జరిగిన అవమానకరమైన దాడిగా అభివర్ణిం చారు. వ్యాంప్‌కి ఎక్కువ..హీరోయిన్‌కి తక్కువ": ఎమె ల్యే వ్యాఖ్యలపై ఆవేదన భాను ప్రకాష్ తన గురించి వ్యాంప్‌కు ఎక్కువ, హీరోయిన్‌కు తక్కు వ"గా మాట్లాడడంపై రోజా తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇది కేవలం వ్యక్తిగత దూషణ మాత్రమే కాదు, ఒక మహిళను హీనంగా చూ పించాలన్న కుట్రల సరళిలో భాగమని ఆమె అన్నారు.
ఒక మహిళ గురించి ఎవరైనా ఇంత నీచంగా మాట్లాడతారా? అని ప్రశ్నించారు. తన వ్యక్తిత్వాన్ని హననం చేసేలా మాట్లాడిన భాను ప్రకాశ్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇది నాపై మాత్రమే జరిగిన దాడి కాదు.
రాష్ట్రంలో అధికారుల అక్రమాలపై ధైర్యంగా ప్రశ్నించే ప్రతి మహిళను నాశనం చేయాలన్న శక్తులకు చెందిన చర్య" అని అభిప్రాయపడ్డారు. ఇది ఓ ప్రమా దకరమైన సంస్కృతి అని ఆమె హెచ్చరించారు.






# టీఆర్ఎఫ్‌ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన అమెరికా



**జూలై18,పహల్గామ్ ఉగ్రదాడి దేశవ్యాప్తంగా** కలకలం రేపింది. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిపై అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది.పాకిస్థాన్‌కు చెందిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ పై అమెరికా కఠిన చర్యలు తీసుకుంది.విదేశీ ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది. ఈ గ్రూప్ లష్కరే తోయిబాకు అనుబంధంగా పనిచేస్తోంది.గురువారం అమెరికా విదేశాంగ శాఖ అధికారికంగా ప్రకటన చేసింది. కార్యదర్శి మార్కో రూబియో దీన్ని వెల్లడించారు. గుర్తిస్తున్నామని చెప్పారు.టీఆర్ఎఫ్‌ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన అమెరికా టీఆర్ఎఫ్‌ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన అమెరికా పహల్గామ్ దాడిపై బహిరంగంగా మాట్లాడిన అమెరికా ఆ దాడికి బాధ్యత స్వీకరించినట్టు మొదట ప్రకటించింది. అయితే, కొన్ని రోజుల్లోనే తమ ప్రకటనను వెనక్కి తీసుకుంది. దాడిలో తమకు సంబంధం లేదని చెప్పింది.గిళినీను కశ్మీర్ రెసిస్టెన్స్" అని కూడా పిలుస్తారు. ఇది సోషల్ మీడియాలో ప్రాపగండాతో ఆకర్షిస్తుంది. యువతను మోసగిస్తూ ఉగ్రవాదానికి జోక్యం చేస్తుంది.ముంబై దాడుల్లోనూ లష్కరే తోయిబా ప్రమేయం 2008 ముంబై దాడుల్లో ఈ సంస్థ ప్రధాన పాత్ర పోషించింది. మూడు రోజుల పాటు ముంబై అంతా భయాందోళనలో మునిగిపోయింది. అప్పటి నుంచి లష్కరే తోయిబాపై పలు ఆరోపణలు ఉన్నాయి.చట్టపరంగా హోదా మార్పు ఇమ్మిగ్రేషన్ అండ్ నేషనాలిటీ యాక్ట్ ప్రకారం ఈ హోదా మార్పు జరిగింది. ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ 13224 ప్రకారం కూడా చేర్చారు.ఈ మార్పులన్నీ ఫెడరల్ రిజిస్టర్‌లో ప్రచురించిన వెంటనే అమలులోకి వస్తాయి. ఇది అమెరికా తీసుకున్న కఠిన భద్రతా చర్యలలో భాగం.

# భార్య బిడ్డలను బావిలో తోసి చంపిన భర్త



**జూలై18,పాకాల(తిరుపతి):** తిరుపతి జిల్లా పాకాల మండలం మద్దినాయునిపల్లి పెద్ద హరిజనవాడకు చెందిన గిరి తన భార్య హేమలత, ఇద్దరు కుమార్తెలు తనుశ్రీ, తేజశ్రీని బావిలో తోసి చంపేశాడు. ఆ తర్వాత గిరి సైతం గొంతుకోసుకుని ఆత్మహత్యకు యత్నించిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మద్దినాయునిపల్లె పంచాయతీ పెద్ద హరిజనవాడ గ్రామంనకు చెందిన గిరి కుటుంబ కలహాలతో తన భార్య హేమలత, ఇద్దరు కుమార్తెలు తనుశ్రీ, తేజశ్రీని మద్దినాయన పల్లి నుంచి కొమ్మి రెడ్డిగారి పల్లి కు వెళ్లే రోడ్డు మార్గం నందు రోడ్డు పక్కన ఉన్న పూడు బావిలోకి తన భార్య కుమార్తెలను తోసేసి చంపేశాడు.భార్య బిడ్డలను బావిలో తోసి చంపిన భర్త భార్య బిడ్డలను బావిలో తోసి చంపిన భర్త గొంతుకోసుకుని ఆత్మహత్యకు యత్నం అనంతరం తన అన్న బాబు అనే వ్యక్తికి ఫోన్ చేసి నా భార్య బిడ్డలను బావిలో తోసి చంపాను అని చెప్పి నేను కూడా బావిలో దూకి చచ్చిపోతాను అని చెప్పాడు, బాబు వెంటనే విషయాన్ని తన గ్రామస్తులకు తెలియ పరిచాడు. గ్రామస్తులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకోగా గిరి బావిలో ఉన్నాడు. వెంటనే గ్రామస్తులు పైకి రా అని పిలవగా నేను రాను అని చెప్పి తన దగ్గర ఉన్న కత్తితో గొంతు కోసుకున్నాడు. వెంటనే గ్రామస్తులు బావిలోకి దూకి గిరిని వెలికి తీశారు. గ్రామస్తులు విషయాన్ని పాకాల పోలీస్ వారికి సమాచారం తెలియపరచగా వెంటనే పాకాల సిఐ సుదర్శన్ ప్రసాద్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. అప్పటికి గిరి అనే వ్యక్తి ప్రాణాలతో ఉండగా వెంటనే అతనిని పోలీసులు కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తర్వాత మృతదేహాలను వెలికి తీశారు.హత్య అంటే ఏమిటి?హత్య, క్రిమినల్ చట్టంలో, చట్టబద్ధంగా సమర్థించబడని లేదా క్షమించరాని వ్యక్తిని మరొకరు చంపడం ,సాధారణంగా ముందస్తుగా ఆలోచించిన దురుద్దేశంతో నరహత్య నేరం నుండి వేరు చేయబడుతుంది. హత్యకు కారణాలు ఏమిటి? అభిరుచితో జరిగే నేరాలకు అనేక కారణాలు ఉన్నాయి. సాధారణ ఉద్దేశ్యాలలో అసూయ, ప్రతీకారం, భయం మరియు కోపం ఉన్నాయి. ఈ భావాలు స్పృహలో లేదా అపస్మారక స్థితిలో ఉండవచ్చు. హత్య అనేది ఆకస్మికంగా లేదా ముందస్తుగా నిర్ణయించబడిన చర్య కావచ్చు.

# దుబాయ్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు 10 రోజుల వేతనంతో కూడిన వివాహ సెలవు

**జూలై18,దుబాయ్ ప్రభుత్వం ఉద్యోగుల** సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఒక విశేషమైన నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రభుత్వ ఉద్యోగులకు పది రోజుల వివాహ సెలవుని మంజూరు చేయనున్నట్టు అధికారికంగా



ప్రకటించారు. ఇది 2025 జనవరి 1 నుంచి అమలులోకి రానుంది.ఈ సెలవు కాలంలో ఉద్యోగులకు పూర్తివేతనం చెల్లించనున్నారు. ఈ పథకం ద్వారా వారి వ్యక్తిగత జీవితం, కుటుంబ విలువలకు ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్టు దుబాయ్ పాలకుడు, యూఏఈ ప్రధాని, ఉపాధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తౌమ్ వెల్లడించారు.దుబాయ్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు 10 రోజుల వేతనంతో కూడిన వివాహ సెలవు 2025 డిక్రీ నంబర్ (31) ద్వారా అమలు ఈ కొత్త పథకం 2025 డిక్రీ నంబర్ 31 ప్రకారం అధికారికంగా ఆమోదించబడింది. ఇది యూఏఈ పౌరులకే వర్తిస్తుంది. దుబాయ్ ప్రభుత్వ విభాగాలు, న్యాయ శాఖ, సైనిక విభాగాలు (అభ్యర్థులు మినహా), ఫ్రీ జోన్లు, ప్రత్యేక అభివృద్ధి మండలాలు, డిఫ్‌సీ వంటి సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు ఇది వర్తిస్తుంది.ఈ సెలవులు కేవలం వివాహ వేళ మాత్రమే కాకుండా ఏడాదిలో ఎప్పుడైనా వాడుకోవచ్చు. ఒకవేళ ఆ సంవత్సరం వాడుకోలేకపోతే, ప్రత్యేక అనుమతితో తదుపరి సంవత్సరానికి మార్చుకోవచ్చు.ప్రొబేషన్ పూర్తయిన ఉద్యోగులకే వర్తింపు ఈ సెలవు పథకం కేవలం ప్రొబేషనరీ కాలాన్ని పూర్తిచేసిన ఉద్యోగులకే వర్తిస్తుంది. పైగా, వారు యూఏఈలో గుర్తింపు పొందిన వివాహంతో సంబంధం ఉన్నప్పుడే ఈ సెలవు మంజూరు అవుతుంది.ఈ చర్య ద్వారా దుబాయ్ ప్రభుత్వం ఉద్యోగుల వ్యక్తిగత జీవితం, కుటుంబ సంపర్కాన్ని మరింత బలోపేతం చేస్తోంది. ఉద్యోగులతో పాటు వారి కుటుంబ సభ్యుల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఉద్యోగులు తమ జీవితంలోని ముఖ్య సందర్భాలను శాంతిగా, సమర్థంగా గడిపేందుకు ఇది ఒక గొప్ప అవకాశం.

# అమెరికా నుండి పాక్ మీడియాకు షాక్ - ట్రంప్ పర్యటనపై స్పష్టత



**జూలై18,అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్** ట్రంప్ పాకిస్థాన్ పర్యటించనున్నట్లు పాకిస్థాన్ మీడియా గురువారంవార్తలు రాసుకొచ్చింది. దక్షిణాసియా పర్యటనలో భాగంగా ట్రంప్ సెప్టెంబర్ 18న ఇస్లామాబాద్‌లో పర్యటిస్తారని.. అనంతరం భారత్‌లో పర్యటిస్తారని కొన్ని పాక్ మీడియా ఛానళ్ల వార్తలు ప్రచారం చేశాయి. అంతేకాకుండా ఇంటర్‌నేషన్ మీడియా సంస్థలు కూడా ఊహాగానాలు వ్యక్తం చేసింది.ఆ వార్తలపై అమెరికా అధ్యక్షుడి భవనం వైట్‌హౌస్ స్పందించింది.అమెరికా నుండి పాక్ మీడియాకు షాక్-ట్రంప్ పర్యటనపై స్పష్టత అమెరికా నుండి పాక్ మీడియాకు షాక్-ట్రంప్ పర్యటనపై స్పష్టత వార్తలు అవాస్తవం పాకిస్థాన్‌లో ట్రంప్ పర్యటిస్తున్నట్లు వస్తున్న వార్తలను వైట్‌హౌస్ ఖండించింది. పాకిస్థాన్‌లో ట్రంప్ పర్యటన షెడ్యూల్ లేదని.ఆ మీడియాలో ప్రసారం అవుతునవార్తలు అవాస్తవం అని కొట్టిపారేసింది. ప్రస్తుతానికైతే అలాంటి పర్యటన షెడ్యూల్ ఏదీ లేదని వైట్‌హౌస్ పేర్కొంది. ఇదిలా ఉంటే ట్రంప్ పర్యటన గురించి తమకు ఎటువంటి సమాచారం లేదని విదేశాంగ కార్యాలయ ప్రతినిధి షఫ్కత్ అలీ ఖాన్ కూడా తెలిపారు.యుఎస్ వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ మాట్లాడుతూ.యుఎస్ వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ మాట్లాడుతూ.ట్రంప్ జూలై 25 నుంచి జూలై 29 వరకు స్కాట్లాండ్‌లో పర్యటించనున్నట్లు మీడియాకు వివరించారు. ఈ పర్యటనలో యూకే ప్రధాని కీర్ స్టార్మర్‌తో ట్రంప్ వాణిజ్య చర్చలు జరుపుతారని లీవట్ పేర్కొర్ను. టర్న్‌బెర్రీ,అబెర్డీన్‌ను ట్రంప్ సందర్శిస్తారని తెలిపింది.అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్ మధ్య మెరుగైన వాణిజ్య ఒప్పందం కోసమే ట్రంప్ పర్యటన కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఈ పరిణామం పాక్ మీడియా తత్వానికి బహిర్గతమైంది.అధికారిక సమాచారం లేకుండానే ఊహాగానాలను ప్రదానం చేయడం వల్ల ఈ వార్తలు వాస్తవం కాదని నిరూపితమైంది. ఈ పరిణామం పాక్ మీడియా తత్వానికి బహిర్గతమైంది.అధికారిక సమాచారం లేకుండానే ఊహాగానాలను ప్రదానం చేయడం వల్ల ఈ వార్తలు వాస్తవం కాదని నిరూపితమైంది.ట్రంప్ జననం, చదువు డోనాల్డ్ జాన్ ట్రంప్ (జననం జూన్ 14,1946)ఒక అమెరికన్ రాజకీయవేత్త, మీడియా వ్యక్తిత్వం మరియు వ్యాపారవేత్త, అతను యునైటెడ్ స్టేట్స్ యొక్క 47వ అధ్యక్షుడు.న్యూయార్క్ నగరంలో ఒక సంపన్న కుటుంబంలో జన్మించిన ట్రంప్1968లో పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం నుండి ఆర్థిక శాస్త్రంలో బ్యాచిలర్ డిగ్రీతో పట్టభద్రుడయ్యాడు.

# ట్రంప్‌కు వీనస్ ఇన్సఫిషియెన్సీ - భయపడాల్సిన అవసరం లేదు: వైట్‌హౌస్

**జూలై18,అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్** ట్రంప్ నకు దీర్ఘకాల సిరల వ్యాధి (వీనస్ ఇన్‌సఫీషియెన్సీ) ఉన్నట్లు నిర్ధరణ అయ్యినట్లు వైట్‌హౌస్ ప్రకటించింది. అయితే ఇది సాధారణ రక్తప్రసరణ వ్యాధి అని పేర్కొంది. 70 ఏళ్లు దాటిన వారిలో సాధారణంగా ఇది కనిపిస్తుందని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ తెలిపారు. భయపడాల్సిన అవసరం లేదని, ప్రస్తుతం ట్రంప్ ఆరోగ్యంగానే ఉన్నట్లు మీడియాకు తెలిపారు.గత కొద్ది రోజులుగా అధ్యక్షుడు ట్రంప్ కాళ్ల దిగువ భాగంలో, చీలమండ వద్ద తేలికపాటి వాపును గమనించారు. దీంతో వైద్యులు పరీక్షించగా, ఇది 70 ఏళ్ల పైబడిన వాళ్లలో వచ్చే సాధారణ సిరల లోపం అని వెల్లడించారు. భయపడాల్సినంత పరిస్థితి అయితే కాదని వైద్యులు తెలిపారు. డీప్ వీన్ థ్రోంబీసిస్ (రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టం) లేదా ఆర్టీరియల్ వ్యాధి (దమనులు మూసుకుపోవడం) వంటివి కాదు. ఇతర వైద్యపరీక్షల్లో గుండె, కిడ్నీ వైఫల్యం లాంటివి ఏం కాదు అని లీవిట్ తెలిపారు. గుండె, కిడ్నీ, లేదా ఇతర అవయవాల్లో అసాధారణతలు ఏవీ లేవని వైద్యులు స్పష్టీకరించారు.ట్రంప్‌కు "వీనస్ ఇన్సఫిషియెన్సీ-భయపడాల్సిన అవసరం లేదు: వైట్‌హౌస్ ట్రంప్‌కు నస్ ఇన్సఫిషియెనీ-భయపడాల్సిన అవసరం లేదు: వైట్‌హౌస్ ఫొటోల్లో కనిపించిన సమస్యలపై వివరణప్రస్తుతం ఆయన ఆరోగ్యంగానే ఉన్నట్లు లీవిట్ తెలిపారు. ట్రంప్ ఎలాంటి అసౌకర్యానికి గురవడం లేదని చెప్పారు. ఆయన ఆరోగ్యం పట్ల పారదర్శకత ఉండాలనే ఈ విషయాన్ని మీడియాకు వెల్లడిస్తున్నట్లు పేర్కొన్నారు. అధ్యక్షుడి ఇటీవల ఫొటోల్లో ఆయన చేతి వెనక భాగంలో కనిపించిన ఫొటోలపై కూడా లీవిట్ స్పందించారు. అవి తరుచుగా కరచాలనం చేయడం, ఆస్పిరిన్ వాడకం వల్ల కలిగే సమస్యగా అని తెలిపారు. ప్రస్తుతానికి చికిత్స వివరాలను వెల్లడించలేదు. అయితే అధ్యక్షుడి వైద్య బృందం దీనిపై దృష్టి సారించింది.ఏమిటీ సిరల వాపు సమ?లోతైన సిరలు కాళ్ల భాగంలో ఉంటాయి. అయితే సిరలు సాధారణంగా శరీర భాగాల నుంచి రక్తాన్ని గుండెకు పంపిస్తాయి. వీనస్ ఇన్సఫిషియెన్సీ(సిరల వాపు) అంటే కాళ్లలోని, ఇతర శరీర భాగాల్లోని సిరలు సరిగ్గా పనిచేయకపోవడం. దాని వల్ల



రక్తప్రసరణలో సమస్యలు తలెత్తుతాయి. సిరల్లోని కవాటాలు సరిగ్గా పనిచేయకపోవడం వల్ల రక్తం వెనక్కి ప్రవహిస్తుంది. దీంతో రక్తం కాళ్లలోని సిరల్లో పేరుకుపోతుంది. దీంతో దీర్ఘకాలంలో సమస్యలు వస్తాయి. ఎక్కువ సేపు నిలబడడం లేదా కూర్చోవడం, వయసు పెరగడం, అధిక బరువు లాంటి కారణాల వల్ల సిరల్లో సమస్యలు వస్తాయి. ఇది సాధారణమే కానీ, కొన్నిసార్లు సమస్య తీవ్రతరం అవుతుంది. వ్యాయామంతో ఈ సమస్యను అదుపులో చేయొచ్చు. కొన్నిసార్లు శస్త్రచికిత్స చేయాల్సి వస్తుంది .ట్రంప్ వివరాలు న్యూయార్క్ నగరంలో ఒక సంపన్న కుటుంబంలో జన్మించిన ట్రంప్ 1968లో పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం నుండి ఆర్థిక శాస్త్రంలో బ్యాచిలర్ డిగ్రీతో పట్టభద్రుడయ్యాడు.డోనాల్డ్ జాన్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడు, రాయకీయ నాయకుడు, వ్యాపారవేత్త, బుల్లితెర వ్యాఖ్యాత, రచయిత,2024, 2016 అమెరికా అధ్యక్ష ఎన్నికలో రిపబ్లికన్ పార్టీ తరపున నవంబరు నెలలో జరిగిన ఎన్నికలలో అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.


# హత్య కేసులో వెలుగులోకి కీలక విషయాలు

**జూలై18,** బీహార్ రాజధాని పాట్నా లోని పారస్ ఆసుపత్రిలో గ్యాంగ్‌స్టర్ చందన్ మిశ్రా హత్యకు సంబంధించిన దర్యాప్తులో కీలక వివరాలు వెలుగులోకి వచ్చాయి. హంతకులు ఆసుపత్రి లేఅవుట్‌ను బాగా తెలుసుకుని, పక్కా ప్రణాళికతో హత్య చేసినట్టు పోలీసులు తెలిపారు. పరాస్ ఆసుపత్రిలో ఈ నెల 15న జరిగిన ఈ ఘటన రాష్ట్రంలోని ఆసుపత్రుల భద్రతా లోపాలను మరోమారు బహిర్గతం చేసింది. పోలీసుల కథనం ప్రకారం.. చందన్ మిశ్రా (35)పై గతంలో హత్య, దోపిడీ, దొంగతనం వంటి అనేక క్రిమినల్ కేసులున్నాయి.అతడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో ఇద్దరు సాయుధ దుండగులు వార్డు నంబర్ 4లోకి ప్రవేశించి అతడిపై కాల్పులు జరిపారు. తీవ్రంగా గాయపడిన మిశ్రా అక్కడికక్కడే మరణించాడు. కాల్పుల అనంతరం నిందితులు పరారయ్యారు.పాట్నా ఆసుపత్రిలో హత్య కేసులో వెలుగులోకి కీలక విషయాలు పాట్నా ఆసుపత్రిలో హత్య కేసులో వెలుగులోకి కీలక విషయాలు వెనుకవైపున ఉన్న గేటు ద్వారా ఆసుపత్రిలోకి.హంతకులు ఆసుపత్రి అంతర్గత నిర్మాణం గురించి పూర్తిగా తెలుసుకుని, వెనుకవైపున ఉన్న గేటు ద్వారా ఆసుపత్రిలోకి ప్రవేశించినట్టు దర్యాప్తులో తేలింది. గేటుకు ఉన్న తాళం సరిగా పనిచేయకపోవడంతో హంతకులు ఆసుపత్రిలోకి ప్రవేశించేందుకు మార్గం సుగమమైంది. సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించిన పోలీసులు, హంతకులు ఆసుపత్రిలోకి ప్రవేశించడానికి ముందు రెక్కీ చేసినట్టు గుర్తించారు. ముందస్తు ప్రణాళికతో జరిపిన సుపారీ హత్యగా దీనిని భావిస్తున్నారు. పాట్నా సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్సెస్పీ) రాజీవ్‌మిశ్రా మాట్లాడుతూ"హంతకులు ఆసుపత్రి లేఅవుట్‌ను బాగా అధ్యయనం చేశారు.వారు లోపభూయిష్ట తాళం ఉన్న గేటు ద్వారా ప్రవేశించి, కచ్చితమైన ప్రణాళికతో హత్య చేశారు. సీసీటీవీ ఫుటేజ్‌ను




విశ్లేషిస్తున్నాం. హంతకులను గుర్తించడానికి దర్యాప్తు కొనసాగుతోంది"అని తెలిపారు.,ఆసుపత్రి యాజమాన్యంపై తీవ్ర విమర్శలు ఈ ఘటన ఆసుపత్రి యాజమాన్యంపై తీవ్ర విమర్శలకు దారితీసింది. ఆసుపత్రిలో తగిన భద్రతా సిబ్బంది లేకపోవడం, సీసీటీవీ కెమెరాలు సరిగా పర్యవేక్షించబడకపోవడం వంటి లోపాలు ఈ హత్యకు దోహదపడ్డాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.చందన్ మిశ్రా గ్యాంగ్‌స్టర్‌గా ఉన్నప్పటికీ,అతడి హత్య ఆసుపత్రులలో భద్రతా విధానాలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని హైలైట్ చేసింది. పోలీసులు ఈ కేసులో ప్రధాన సూత్రధారులను పట్టుకోవడానికి విస్తృత గాలింపు చర్యలు చేపట్టారు. ఈ హత్య వెనుక గ్యాంగ్ వార్ లేదా వ్యక్తిగత కక్షలు ఉన్నాయా? అన్న కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా భయాందోళనలను రేకెత్తించింది.

## చర్మ సౌందర్యాన్ని రెట్టింపు చేసే విటమిన్



**జూలై18,వాపులు, చర్మానికి** ఉపశమనంలలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలున్నాయి. వీటి వలన మొటిమలు, తామర, సోరియాసిస్ వంటి చర్మ సమస్యలు తగ్గే అవకాశం ఉంది. చర్మం లోతుల్లోని జల్లుబాటు తగ్గి, ఆరోగ్యంగా కనిపించేలా మారుతుంది.విటమిన్ నీ లభించే ఆహార మూలాలు విటమిన్ నీ ను మనం ఆహారం ద్వారా సహజంగా పొందవచ్చు. ముఖ్యంగా అవిసె గింజల నూనె, వాల్నట్ నూనె, గుమ్మడికాయ విత్తనాలు, కనోలా ఆయిల్ వంటి విత్తనాల నూనెల్లో ఇది సమృద్ధిగా ఉంటుంది. అలాగే సాల్మన్, మాకరెల్, ట్రౌట్, సార్డిన్స్, ట్యూనా వంటి కొవ్వు చేపలలోనూ విటమిన్ నీ అధికంగా లభిస్తుంది.సౌందర్యంతో పాటు ఆరోగ్యం విటమిన్ నీ తో కూడిన ఆహారాలను మీ రోజువారీ ఆహారంలో చేర్చడం ద్వారా, మీరు చర్మసమస్యల నుండి నెమ్మదిగా బయటపడవచ్చు.దీనివల్ల చర్మం తళతళలాడుతూ, సహజంగా మెరిసిపోతుంది. బ్యూటీ క్రీమ్‌లు కన్నాసహజమైన ఈ పరిష్కారాన్ని ఎంచుకుంటే ఎక్కువ ప్రయోజనం.అయితే చాలా మందికి తెలియని,కానీ చర్మఆరోగ్యానికి అసాధారణ ప్రయోజనాలు కలిగించే ఒకప్రత్యేక పదార్థం-విటమిన్


# ఓఆర్ఆర్‌పై ప్రమాదం..ముగ్గురు మృతి



**జూలై18,రంగారెడ్డి జిల్లా** ఆదిభట్ల వద్ద మంగళవారం ఉదయం విషాదకర ఘటన చోటు చేసుకుంది. ఓఆర్ఆర్‌పై ఆగివున్న లారీని వెనుక నుంచి వేగంగా వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతిచెందారు. మరోకరు తీవ్రంగా గాయపడ్డారు.ఈప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారిని పోలీసులు గుర్తించారు.వారు కావలి బాలరాజు, గుగులోత్ జనార్ధన్, మాలోత్ చందులాల్‌గా చెప్పారు. నలుగురు కలిసి ఒకే కారులో ప్రయాణిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఓఆర్ఆర్‌పై ప్రమాదం. ముగ్గురు మృతి తీవ్రంగా గాయపడిన వ్యక్తి పరిస్థితి విషమం ఈ ప్రమాదంలో మరొకరు తీవ్రంగా గాయపడినట్టు తెలిసింది. ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని క్షతగాత్రుడిని కారులో నుంచి బయటకు తీసారు. అతన్ని అత్యవసరంగా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతానికి అతని పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం.పోలీసులు ఈ ప్రమాదానికి సంబంధించి కేసు నమోదు చేశారు. ప్రమాదం జరిగే సమయంలో కారు ఎంత వేగంగా వెళ్లిందన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. అలాగే లారీ అక్కడ ఎందుకు ఆగిపోయింది, ముందు హెచ్చరికలు ఏవైనా ఉన్నాయా వంటి అంశాలపై పరిశీలన చేస్తున్నారు.రహదారి భద్రతపై మళ్లీ ప్రశ్నలు ఈ ప్రమాదం మరోసారి రహదారి భద్రతపై ప్రశ్నలు వేస్తోంది. ఓఆర్ఆర్ వంటి ప్రధాన రహదారులపై ఆగివున్న వాహనాల కారణంగా జరుగుతున్న ప్రమాదాలు తీవ్రంగా పెరిగిపోతున్నాయి.రాత్రివేళల్లో అలాంటి లారీలకు తగిన హెచ్చరికా లైట్లు లేకపోవడంతో ప్రమాదాల ముప్పు పెరుగుతోంది.ప్రమాదాలను నివారించేందుకు డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలి. అలాగే అధికారులు రహదారులపై సురక్షిత డ్రైవింగ్ కోసం మరిన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ ఘటన అందరికీ బుద్ధి చెప్పే గుణపాఠంగా నిలవాలి.

# పహల్గాం ఉగ్రదాడి వెనుక ఉంది ఆ గ్రూపే అమెరికా కీలక నిర్ణయం

**జూలై18,పాకిస్థాన్ కేంద్రంగా** పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా కు అనుబంధంగా ఉన్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ను అమెరికా విదేశీ ఉగ్రవాద సంస్థ గా.ప్రత్యేకంగా గుర్తించబడిన గ్లోబల్ టెర్రరిస్ట్ గా ప్రకటించింది. ఈ కీలక నిర్ణయాన్ని గురువారం అమెరికా విదేశాంగ శాఖ వెల్లడించింది. ఏప్రిల్ 22వ తేదీన జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి టీఆర్ఎఫ్ బాధ్యత వహించిన నేపథ్యంలో అమెరికా ఈ నిర్ణయం తీసుకుంది. ఈ దాడిలో మొత్తంగా 26 మంది అమాయకు పౌరులు ప్రాణాలు కోల్పోయారు. పహల్గామ్ దాడికి న్యాయం.అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో మాట్లాడుతూ.. పహల్గామ్ దాడికి న్యాయం చేయాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించారని చెప్పారు. అందులో భాగంగానే తాము ఈ చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. టీఆర్ఎఫ్.లష్కరే తోయిబా ఎఫ్టీఓ, ఎస్‌డిజిటికి అనుబంధ సంస్థ అని రూబియో వెల్లడించారు. భారత భద్రతా దళాలపై 2024లో జరిగిన పలు దాడులకు కూడా టీఆర్ఎఫ్ బాధ్యత వహించిందని ఆయన వెల్లడించారు. ఈ చర్య అమెరికా జాతీయ భద్రతా ప్రయోజనాలను పరిరక్షించడం, ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం పట్ల ట్రంప్ పరిపాలన నిబద్ధతను తెలియజేస్తుందని అన్నారు. అలాగే 2008లో ముంబయిలో జరిగిన బాంబు పేలుళ్ల తర్వాత ఇదే అత్యంత దారుణ ఘటన అని చెప్పుకొచ్చారు.పహల్గాం ఉగ్రదాడి వెనుక ఉంది ఆ గ్రూపే.అమెరికా కీలక నిర్ణయం పహల్గాం ఉగ్రదాడి వెనుక ఉంది ఆ గ్రూపే.. అమెరికా కీలక నిర్ణయం విదేశీ



ఉగ్రవాద సంస్థగా టీఆర్ఎఫ్ ఈ పరిణామంపై వాషింగ్టన్‌లోని భారత రాయబార కార్యాలయం హర్షం వ్యక్తం చేసింది. భారత్‌అమెరికా ఉగ్రవాద వ్యతిరేక సహకారం బలంగా ఉందని ఇది మరోసారి రుజువు చేస్తుంది" అని పేర్కొంది. టీఆర్ఎఫ్‌ను విదేశీ ఉగ్రవాద సంస్థగా, ప్రత్యేకంగా గుర్తించబడిన గ్లోబల్ టెర్రరిస్ట్‌గా జాబితా చేసినందుకు అమెరికా విదేశాంగ శాఖకు కృతజ్ఞతలు తెలిపింది. ఉగ్రవాదం పట్ల సున్నా సహనం!అనే భారతదేశ వైఖరిని పునరుద్ఘాటించింది.పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ మద్దతు టీఆర్ఎఫ్ 2019లో ఏర్పడింది. భారత ప్రభుత్వం 2023లో దీనిని నిషేధించింది. ఈ సంస్థ ఆన్‌లైన్‌లో యువతను రిక్రూట్ చేయడంలో.ఉగ్రవాదుల చొరబాటుకు సహకరించడంలో,పాకిస్థాన్ నుంచి జమ్మూ కాశ్మీర్‌లోకి ఆయుధాలు, మాదకద్రవ్యాలను అక్రమంగా రవాణా చేయడంలో చురుకుగా ఉంది. టీఆర్ఎఫ్ అధిపతి షేక్ సజ్జాద్ గుల్‌ను భారతదేశం ఇప్పటికే ఉగ్రవాదిగా ప్రకటించింది. ఈ సంస్థ కార్యకలాపాలకు పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ మద్దతు ఉందని నిఘా వర్గాలు తెలిపాయి.పహల్గామ్ దాడులకు ప్రతీకారంగా భారతదేశం మే 7న "ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించి.. పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను దాడులు చేసింది. అలాగే ఆపరేషన్ సిందూర్, ఉగ్రవాదులకు పాక్ చేస్తున్న సాయం గురించి ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పలు దేశాల రాయబారులు, విదేశాంగ మంత్రులకు ప్రత్యేక బ్రీఫింగ్‌ఇచ్చింది. వ్యక్తిత్వాలు మార్కోరూబియో మార్కోరూబియో 20 సంవత్సరాలకు పైగా ప్రభుత్వ కార్యాలయంలో పనిచేశాడు, కానీ అతని జీతం ఎల్లప్పుడూ లాభదాయకంగా లేదు.

# 61 ఏళ్ల రికార్డుపై కన్నేసిన రిషబ్ పంత్




**జూలై18,భారత్ఇంగ్లండ్** మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో రిషబ్ పంత్ అద్భుత ప్రదర్శనతో చక్కటి పేరు తెచ్చుకుంటున్నాడు. టీమిండియా వికెట్ కీపర్‌గా అతని బ్యాటింగ్, కీపింగ్ రెండూ ఫ్యాన్స్‌ను ఆశ్చర్యపెడుతున్నాయి. 27 ఏళ్ల పంత్, హెడింగ్లీలో ఐదో స్థానంలో బ్యాటింగ్ చేస్తూ రెండు సెంచరీలు చేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో 134పరుగులు, తర్వాత 118పరుగులు చేశాడు. ఆపై నాలుగు ఇన్నింగ్స్‌ల్లో 25,65,74,9 స్కోర్లు చేశాడు. ఇప్పటివరకు ఈ సిరీస్‌లో మూడు మ్యాచ్‌లలో మొత్తం 425 పరుగులు చేశాడు. టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తర్వాత అత్యధిక పరుగులు చేసిన బ్యాట్‌మన్‌గా నిలిచాడు. 61ఏళ్ల రికార్డుపై కన్నేసిన రిషబ్ పంత్ 61ఏళ్ల రికార్డుపై కన్నేసిన రిషబ్ పంత్ బుధి కుందేరన్ రికార్డు వద్ద తలపోస్తున్న పంత్ ఇప్పుడు 61ఏళ్ల పాత రికార్డును బద్దలు కొట్టే దిశగా సాగుతున్నాడు. 1964లో బుధి కుందేరన్ భారత్ తరఫున 525 పరుగులుచేశాడు. పంత్ ప్రస్తుతం425 పరుగులతో ఉన్నాడు. ఇక 101పరుగులు చేస్తే, ఆ రికార్డు కొత్త పేరును చూడనుంది. ఇది ఒక వికెట్ కీపర్‌కు అరుదైన ఘనత. డెనిస్ లిండ్సే రికార్డు కూడా పంత్ టార్గెట్1966-67లో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో దక్షిణాఫ్రికా కీపర్ డెనిస్ లిండ్సే 606 పరుగులు చేశాడు. ఆరు దశాబ్దాలుగా అతని రికార్డు నిలిచినప్పటికీ, పంత్‌కు దాన్ని అధిగమించే అవకాశం ఉంది. 425 పరుగులతో ఉన్న అతను, ఇక 182 పరుగులు చేస్తే లిండ్సే రికార్డు కూడా బ్రేక్ అవుతుంది. టెస్ట్ చరిత్రలో పంత్ ముద్ర ఈ సిరీస్‌లో పంత్ ఆట తీరే టెస్ట్ క్రికెట్‌కు కొత్త స్టాండర్డ్‌లను సెట్ చేస్తోంది. వికెట్ కీపర్‌గా అతని ఫిట్‌నెస్, బ్యాటింగ్ టెంప్రమెంట్, కాన్సిస్టెన్సీ ప్రశంసించాల్సిందే. పంత్ ఇప్పటికీ యువ ఆటగాడే అయినా, అతని ఆటలో చూపుతో వృద్ధుల అనుభవం కనిపిస్తోంది.

# టీమిండియా జట్టులో ఈ రెండు మార్పులు చేస్తే విజయం ఖాయం

**జూలై18,ఇంగ్లండ్‌తో** జరుగనున్న నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించాలంటే జట్టులో రెండు కీలక మార్పులు తప్పనిసరి అని భారత మాజీ క్రికెటర్, 1983 వరల్డ్ కప్ విజేత దిలీప్ వెంగ్‌సర్కార్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో ఇంగ్లండ్ 21తో ఆధిక్యంలో ఉంది. నాలుగో టెస్ట్ జులై 23 నుంచి మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫర్డ్‌లో ప్రారంభం కానుంది. భారత్ విజయాన్ని సాధించి సిరీస్‌ను సమం చేయాలంటే జట్టులో స్పెషలిస్ట్ బౌలర్లకు స్థానం కల్పించాల్సిన అవసరం ఉందని వెంగ్‌సర్కార్ అభిప్రాయపడ్డారు. వెంగ్‌సర్కార్ సూచనల ప్రకారం, ఆల్‌రౌండర్లు నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్ లను జట్టులో నుంచి తప్పించి, వారి స్థానంలో స్పెషలిస్ట్ బౌలర్లైన కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్‌లను తీసుకోవాలి. పార్ట్‌టైమ్ బౌలర్లతో విజయం సాధించలేం, టెస్ట్ మ్యాచ్‌లలో ఐదుగురు నిపుణులైన బౌలర్లు అవసరం" అని ఆయన స్పష్టం చేశారు. నితీష్ కుమార్ రెడ్డిని తుది జట్టు నుంచి తప్పిస్తాను అర్షదీప్ సింగ్ ఎడమచేతి వాటం పేసర్‌గా ఇంగ్లీష్ పిచ్‌లపై బంతిని స్వింగ్ చేయగల సామర్థ్యం ఉన్నాడని, అతని చొరవతో జట్టుకు మరింత బలం చేకూరుతుందని, వెంగ్‌సర్కార్ అభిప్రాయపడ్డారు. అర్షదీప్ మంచి లెఫ్టార్మ్ బౌలర్. అతను బంతితో ఆఫ్ ద వికెట్ నుంచి అద్భుతంగా స్వింగ్ రాబట్టగలడు. ఇంగ్లీష్ కండిషన్స్‌లో ఇది చాలా కీలకం. అతను బంతిని రివర్స్ స్వింగ్ కూడా చేయగలడు. ఇది కూడా చాలా ముఖ్యం. అతని బౌలింగ్‌ను నేను నిశితంగా పరిశీలించాను. అర్షదీప్ సింగ్ కోసం నేను నితీష్ కుమార్ రెడ్డి ని తుది జట్టు నుంచి తప్పిస్తాను. సిరాజ్, బుమ్రా నాలుగో టెస్ట్ ఆడాలి. వాషింగ్టన్



సుందర్ స్థానంలో కుల్దీప్ యాదవ్‌ను ఆడించాలి. టెస్ట్ మ్యాచ్ గెలవాలంటే ఐదుగురు స్పెషలిస్ట్ బౌలర్లు కావాలి. ఆరుగురు బ్యాటర్లు కావాల్సిన పరుగులు చేయకపోతే, బౌలింగ్ విభాగం బాధ్యత తీసుకోవాలి. అంతేగానీ పార్ట్ టైమ్ బౌలర్లతో టెస్ట్ మ్యాచ్‌నుగెలవలేరు. అని దిలీప్ వెంగ్ సర్కార్ చెప్పుకొచ్చాడు.

టీమిండియా జట్టులో ఈ రెండు మార్పులు చేస్తే విజయం ఖాయం టీమిండియా జట్టులో ఈ రెండు మార్పులు చేస్తే విజయం ఖాయం ఫిట్‌గా లేకపోతే సిరీస్ నుంచి తప్పుకోండి వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా జస్‌ప్రీత్ బుమ్రాకు రెస్ట్ ఇవ్వడాన్ని వెంగ్‌సర్కార్ తప్పుబట్టాడు. ఇదెక్కడి సంస్కృతి అంటూ మండిపడ్డాడు. భారత జట్టు తరఫున ఆడటం ముఖ్యం. ఫిట్‌గా లేకపోతే సిరీస్ నుంచి తప్పుకోండి. అతని(బుమ్రా)కి తొలి టెస్ట్ తర్వాత 78 రోజుల విశ్రాంతి లభించింది. అయినా రెండో టెస్ట్‌కు దూరంగా ఉంచడం ఆమోదయోగ్యమైన నిర్ణయం కాదు. బహుశా గంభీర్, అగార్కర్ కు ఇలా చేయడం నచ్చుతుందేమో. నాకు మాత్రం ఇలా ఆటగాళ్లు తమకు నచ్చిన మ్యాచ్ ఆడటం అస్సలు నచ్చదు. ఫిట్‌గా ఉంటే జట్టుకు అందుబాటులో ఉండాలి. జట్టు తరఫున అన్ని మ్యాచ్‌లు ఆడాలి. బుమ్రా వరల్డ్ క్లాస్ బౌలర్. అతను భారత్‌కు విజయాలు అందించగలడు. ఒక్కసారి విదేశీ పర్యటనకు వచ్చారంటే, జట్టు తరఫున ప్రతీ మ్యాచ్ ఆడాలి. వ్యక్తిగత ప్రాధాన్యత ఆధారంగా మ్యాచ్‌లను ఎంచుకునే ఆస్కారం ఇవ్వద్దు అని దిలీప్ వెంగ్‌సర్కార్ చెప్పుకొచ్చాడు. దిలీప్ వెంగ్‌సర్కార్ ఎవరు? దిలీప్ వెంగ్‌సర్కార్ భారత క్రికెట్ జట్టుకు చెందిన ప్రముఖ మాజీ ఆటగాడు. ఆయన 1983 ప్రపంచకప్‌ను గెలిచిన భారత జట్టులో సభ్యుడిగా ఉన్నారు. దిలీప్ వెంగ్‌సర్కార్ ఎప్పుడు అంతర్జాతీయ క్రికెట్ నుండి రిటైర్ అయ్యారు? దిలీప్ వెంగ్‌సర్కార్ 1992లో అంతర్జాతీయ క్రికెట్‌కి రిటైర్మెంట్ ప్రకటించారు.

# ఓటీటీలోకి వచ్చేసిన హౌస్‌ఫుల్ 5




**జూలై18,బాలీవుడ్ ప్రేక్షకులను** ఎంతగానో నవ్వించిన హౌస్‌ఫుల్ ఫ్రాంచైజీ నుంచి తాజాగా విడుదలైన హౌస్‌ఫుల్ 5 సినిమాను ఇప్పుడు ఓటీటీలోచూసే అవకాశం లభించింది. హాస్యంతో పాటు హంగులు, సందడితో రూపొందిన ఈ మాస్ ఎంటర్‌టైనర్ ప్రేక్షకులను మరిచిపోలేని నవ్వుల లోకంలోకి తీసుకెళ్లింది. ఓటీటీలోకి వచ్చేసిన హౌస్‌ఫుల్ ఓటీటీలోకి వచ్చేసిన హౌస్‌ఫుల్ 5 అక్షయ్ కుమార్, రితేష్ దేశ్‌ముఖ్ కామెడీ మాయాజాలం ఈ చిత్రంలో అక్షయ్ కుమార్, రితేష్ దేశ్‌ముఖ్, అభిషేక్ బచ్చన్‌లు ప్రధాన పాత్రల్లో కనిపించారు. ఈ ముగ్గురూ కలిసి తెరపై రచ్చ రేపారు. వారి కామెడీ టైమింగ్, అభినయం ప్రేక్షకులను ఆకట్టుకుంది. సినిమాలో పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్‌ను నిలబెట్టేలా ప్లాట్‌ను పాకేజీ చేశారు. జూన్ 6న థియేటర్లలో విడుదలై విజయం సాధించిన సినిమా హౌస్‌ఫుల్ 5 సినిమా జూన్ 6న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైంది. బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకుంది. గత చిత్రాలతో పోలిస్తే ఈ పార్ట్‌లో హాస్యానికి మరింత ప్రాధాన్యతనిస్తూ రూపొందించడంతో ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఓటీటీలోకి ఎంట్రీ తాజాగా ఈ సినిమా ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫార్మ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులోకి వచ్చింది. అయితే ఇది స్ట్రీమింగ్ కాకుండా రెంటల్ మోడ్లో మాత్రమే వినియోగదారులకు అందుబాటులో ఉంది. అంటే, మూవీని ఒక నిర్దిష్ట మొత్తాన్ని చెల్లించి రెంట్‌పై చూసేలా ప్లాట్‌ఫార్మ్ ఏర్పాటు చేసింది. హౌస్‌ఫుల్ ఫ్రాంచైజీకి కొనసాగింపు.. హాస్యం మరింత మోతాదులో హౌస్‌ఫుల్ ఫ్రాంచైజీలో ఇది ఐదవ సినిమా. పూర్వ కాలపు పాత్రలు, తప్పుడు పర్సనాలిటీల మధ్య గందరగోళం, స్లాప్‌స్టిక్ కామెడీతో రూపొందిన ఈ కథ సిరీస్‌ను ముందస్తుగా చూసిన వారు ఈ సినిమాకు కూడా పాజిటివ్ రెస్పాన్స్ ఇవ్వడం విశేషం. ఈసారి కథా నిర్మాణంలో కొంత మెచ్యూరిటీ కనిపించినప్పటికీ, హాస్యభరిత మూడ్‌కు ఎక్కడా నష్టం తలేపలేదు. హౌస్‌ఫుల్5 సినిమా వస్తుందా? అక్షయ్ కుమార్, అభిషేక్ బచ్చన్, రితేష్ దేశ్‌ముఖ్ ప్రధాన పాత్రల్లో నటించిన హౌస్‌ఫుల్5 చిత్రం జూన్6న విడుదలైంది. ఇప్పుడు బాలీవుడ్ అభిమానులు ఈ సినిమా ఓటీటీ విడుదల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రంలో అక్షయ్ కుమార్, అభిషేక్ బచ్చన్, రితేష్ దేశ్‌ముఖ్‌తో పాటు జాక్విలిన్ ఫెర్నాండేజ్, సోనం బాజ్వా, నర్గిస్ ఫక్రి కూడా నటించారు. హౌస్‌ఫుల్ 5 హిట్‌గా నిలిచిందా లేక ఫ్లాప్ అయిందా? జూలై 3, 2025 నాటికి ఈ చిత్రం భారతదేశంలో. 190.88కోట్లు, విదేశీ మార్కెట్లలో. 46.76కోట్లు వసూలు చేసి, మొత్తం ప్రపంచవ్యాప్తంగా .237.64 కోట్లు కలెక్ట్ చేసింది. బాక్స్ ఆఫీస్ ఇండియా ప్రకారం, హౌస్‌ఫుల్ 5 సినిమాకు సగటు స్థాయి వర్డిక్ట్ లభించింది. హౌస్‌ఫుల్ 5 సినిమాలో హంతకుడు ఎవరు? హౌస్‌ఫుల్ 5 రెండు వెర్షన్లలోను అభిషేక్ బచ్చన్ పాత్ర జలభూషణ్ అలియాస్ జాలీనే హంతకుడిగా చూపించారు. అలాగే, అతడు నిజమైన మాస్టర్‌మైండ్‌కు సహకారిగా వ్యవహరిస్తాడని వెల్లడించారు. అయితే, ఆ మాస్టర్‌మైండ్ ఎవరో అనే విషయం మాత్రం ప్రతి వెర్షన్‌లో భిన్నంగా ఉంటుంది.

# భారత్‌కెనడా సంబంధాల పునరుద్ధరణకు ప్రయత్నాలు: రణ్‌ధీర్ జైస్వాల్



**జూలై18,రెండేళ్లుగా స్తబ్దుగా** ఉన్న భారత్ కెనడా సంబంధాల పునరుద్ధరణకు ప్రయత్నాలు మళ్లీ ప్రారంభమయ్యామని విదేశాంగ మంత్రిత్వ శాఖ పునరుద్ఘాటించింది. ఇరు దేశాలు హైకమినర్లను నియమించే పనిలో ఉన్నాయని వెల్లడించింది. భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ ఈ విషయాన్ని స్పష్టం చేశారు. జీ7 సదస్సు సందర్భంగా కెనానాస్కిస్ లో ప్రధాని స్థాయిలో సమావేశం జరిగింది. అక్కడు ఇరు దేశాల నేతలు భారత కెనడా సంబంధాల ప్రాముఖ్యతను, మళ్లీ పునరుద్ధరించే విషయంపై చర్చించారు. అందుకోసం ఇరు దేశాలు కలిసి పని చేస్తున్నాయి. రాజధానుల్లో హైకమిషనర్లనియామకంపై కూడా కృషి కొనసాగుతోంది. భారత్‌కెనడా సంబంధాల్లో వచ్చిన ఈమార్పుపై సానుకూలంగా ఉన్నాం అని అన్నారు. గతనెల జీ7 సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, కెనడా ప్రధాని మార్క్‌కార్నీ భేటీ అనంతరం విదేశాంగ శాఖ అధికారికంగా ఓ ప్రకటనను విడుదల చేశామని జైస్వాల్ గుర్తు చేశారు. జీ7 సందర్భంగా కెనడా, భారత్ ప్రధానుల మధ్య సానుకూల, నిర్మాణాత్మక సమావేశం జరిగింది. ఈ భేటీలో ఇరుదేశాల భాగస్వామ్యవిలువలు, ప్రజాస్వామ్యం, న్యాయపాలన వంటి అంశాలపై చర్చించారు. ఇరుదేశాల మధ్య బలోపేతమైన చర్యలకు అడుగులు పడ్డాయి. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి. 2023లో ఖలిస్థానీ అనుకూలవాది నిజ్జర్ హత్య వెనక భారత ప్రభుత్వ ఏజెంట్ల హస్తం ఉందంటూ కెనడా మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపణలు చేశారు. దీంతో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి. కాగా, భారత్ మాత్రం ఈ ఆరోపణలను కొట్టిపారేసింది. ఆ సమయంలోనే కెనడాభారత్ రాయబారులను వెనక్కి పిలిపించారు. కెనడాలో ఉగ్రవాదం, భారత్ వ్యతిరేక కార్యకలాపాలపై భారత్ పదేపదే తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. అలాంటి శక్తులపై చర్యలు తీసుకోవాలని కెనడా అధికారులను కోరుతోంది. ఆ తర్వాత కెనడా ఎన్నికల్లో న్యూఢిల్లీ జోక్యం చేసుకోనుందని ఆ దేశ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ డిప్యూటీ డైరెక్టర్ వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఇరుదేశాల ప్రధానుల భేటీఅనంతరం హైకమిషనర్లను నియమిచేందుకు ఇరుదేశాలు అంగీకరించాయి.

# సంజయ్ సార్ మాటల్లో నిజం ఉంది - లోకేశ్ కనగరాజ్ క్షమాప!

**జూలై18,లోకేశ్ కనగరాజ్ క్షమాపణలు:** సంజయ్ దత్‌ను సరిగ్గా వాడుకోలేక పోయినందుకు పశ్చాత్తాపం ప్రస్తుతం తమిళ సినీ పరిశ్రమలో స్టార్ డైరెక్టర్‌గా వెలుగొందుతున్న లోకేశ్ కనగరాజ్ తన దర్శకత్వ ప్రస్థానంలో వరుస విజయాలను సాధించారు. ఖైదీ, మాస్టర్, విక్రమ్, లియో వంటి సినిమాలు ఆయనకు అపారమైన ప్రేక్షకాదరణను తెచ్చిపెట్టాయి. ఆయన సినిమాలు తెలుగు ప్రేక్షకులను కూడా ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం సూపర్‌స్టార్ రజనీకాంత్‌తో కూలీ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా ఆగస్టు 14న విడుదల కానుంది. ఇందులో నాగార్జున, సత్యరాజ్, శ్రుతిహాసన్ కీలక పాత్రల్లో నటించగా, బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ ఓ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారు. సంజయ్ సార్ మాటల్లో నిజం ఉంది - లోకేశ్ కనగరాజ్ క్షమాప!సంజయ్ సార్ మాటల్లో నిజం ఉంది-లోకేశ్ కనగరాజ్ క్షమాప!లియోలో సంజయ్ దత్ పాత్రపై విమర్శలు లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహించిన లియో చిత్రంలో బాలీవుడ్ సీనియర్ నటుడు సంజయ్ దత్ ఒక కీలక పాత్రలో నటించారు. అయితే, ఆ పాత్ర అభిమానులను పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. సంజయ్ దత్ లాంటి ఒక గొప్ప నటుడిని సరిగ్గా ఉపయోగించుకోలేదనే విమర్శలు వ్యక్తమయ్యాయి. ఆ పాత్రకు సరైన గుర్తింపు లేకపోవడంతో అభిమానులు నిరాశకు గురయ్యారు. ఇటీవల సంజయ్ దత్ కూడా ఇదే విషయాన్ని ప్రస్తావించారు. లోకేశ్ తనను సరిగ్గా ఉపయోగించుకోలేకపోయాడని, తన క్యారెక్టర్ చాలా చిన్నదిగా, ప్రభావం లేనిదిగా చూపించాడని, తనను వేస్ట్ చేసుకున్నాడని సంజయ్ దత్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి, చాలామంది నెటిజన్లు సంజయ్ దత్ మాటలతో ఏకీభవిస్తూ లోకేశ్‌పై విమర్శలు గుప్పించారు. సంజయ్ దత్‌కు క్షమాపణలు చెప్పిన లోకేశ్



కనగరాజ్ ఈ వివాదంపై లోకేశ్ కనగరాజ్ తాజాగా స్పందించారు. కూలీ సినిమా ప్రచార కార్యక్రమాలలో భాగంగా ఆయన మాట్లాడుతూ, తన తప్పును ఒప్పుకున్నారు. సంజయ్ సార్ మాటల్లో నిజం ఉంది. "లియోలో ఆయన పాత్రకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేకపోయాను. అది నా తప్పు. ఇప్పుడు నేను గుర్తించాను. భవిష్యత్తులో ఒక అవకాశం వస్తే, ఆయన ఇమేజ్‌కి తగిన పాత్రను అద్భుతంగా డిజైన్ చేస్తా. ఈ విషయంలో ఆయనను క్షమించమని కోరుతున్నా" అని లోకేశ్ అన్నారు. లోకేశ్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. తన తప్పును బహిరంగంగా అంగీకరించడం, క్షమాపణలు చెప్పడం లోకేశ్ పెద్ద మనసును తెలియజేస్తుందని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.

# విజయ్ సేతుపతి సార్ మేడమ్ ట్రైలర్ చూసారా!




**జూలై18,విజయ్ సేతుపతి**, నిత్యా మీనన్ సార్‌మేడమ్ తమిళ నటుడు విజయ్ సేతుపతి, నేషనల్ అవార్డు విన్నర్ నటి నిత్యా మీనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం తలైవన్ తలైవి. ఈ సినిమాను తెలుగులో సార్‌మేడమ్ పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ చిత్రానికి పాండిరాజ్ దర్శకత్వం వహిస్తుండగా, టీజీ త్యాగరాజన్ సమర్పణలో సత్య జ్యోతి ఫిల్మ్స్ బ్యానర్‌పై సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా జూలై 25న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో, చిత్ర యూనిట్ తాజాగా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది. ట్రైలర్ విశేషాలు, కథాంశం సార్‌మేడమ్ ట్రైలర్ చూస్తుంటే, విజయ్ సేతుపతి, నిత్యా మీనన్ ఇందులో భార్యాభర్తలుగా నటిస్తున్నారు. పెళ్లి అయిన మొదట్లో ఎంతో అన్యోన్యంగా ఉన్న ఈ జంట, ఆ తర్వాత ప్రతిదానికి చిరాకు, గొడవలు పడటం గమనించవచ్చు. ఈ వివాదాలు వారి వైవాహిక జీవితాన్ని, వారి వ్యాపారాన్ని ఎలా ప్రమాదంలో పడేస్తాయి అనేదే ఈ సినిమా కథ. దర్శకుడు పాండిరాజ్ ఈ సీరియస్ విషయాన్ని కామెడీగా తెరకెక్కించారు. ఫ్యామిలీ సెంటిమెంట్ జానర్ సినిమాలతో సూపర్ హిట్లు అందుకున్న పాండిరాజ్ ఈసారి కామెడీ జానర్‌లో వస్తుండటంతో "సార్‌మేడమ్" సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. మేడం సర్" నిజమైన కథ ఆధారంగా ఉందా? కిరణ్ బెడి. కిరణ్ బెడి భారతీయ రాజకీయ నేత, విశ్రాంతి పొందిన పోలీసు అధికారి. ఆమె భారతీయ పోలీసు సర్వీసుల్లో మొదటి మహిళ అధికారిణి. యెస్ మేడం, సర్" కిరణ్ బెడిపై ఆధారపడి రూపొందిన కొత్త డాక్యుమెంటరీ సినిమా.

# జూనియర్ మూవీ రివ్యూ

**జూలై18,సినిమా ఇండస్ట్రీ** ప్రతి తరం ఓ కొత్త హీరోను ఆవిష్కరిస్తూ ఉంటుంది. అలాంటి పరిచయాల్లోనే ఇప్పుడు టాలీవుడ్‌లోకి వచ్చిన కొత్త పేరు కిరీటి రెడ్డి. రాజకీయాల్లో బలమైన నేపథ్యం కలిగిన గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడిగా ఎంట్రీ ఇచ్చిన కిరీటి, మొదటి సినిమాతోనే తన





డ్యాన్సులు, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకున్నాడు. వైరల్ వయ్యారి సాంగ్ ద్వారా ఈ మూవీకి భారీ పబ్లిసిటీ వచ్చింది. శ్రీలీల పక్కన కిరీటి డ్యాన్స్ చేసిన తీరు ప్రేక్షకులను మెప్పించింది. ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన విషయం ఏంటంటే, ఈ పాటలో కిరీటి స్టెప్స్ మాస్, క్లాస్ రెండింటినీ హ్యాండిల్ చేసిన విధానం బాగుంది. మరి "జూనియర్" సినిమా ఎలా ఉందో రివ్యూ లో చూద్దాం. కథా సమీక్ష సినిమా కథ విజయనగరం అనే గ్రామంలో ప్రారంభమవుతుంది. కోదండపాణి (వీ రవిచంద్రన్)-శ్యామల అనే దంపతులు పెద్ద వయసులో తల్లిదండ్రులు కాబోతున్నారని తెలుసుకుంటారు. కానీ పల్లెటూరులో అందరూ దీన్ని అశ్లీలంగా, వెటకారంగా చూస్తారు. ఈ వింత వాతావరణాన్ని తట్టుకోలేక కోదండపాణి గర్భవతీ అయిన తన, భార్యతో ఊరు విడిచి వెళ్లిపోతాడు. అయితే, ప్రయాణంలోనే ఆమెకు ప్రసవ వేదన వచ్చి, తను శిశువు పుట్టగానే మరణిస్తుంది. కోదండపాణి తన భార్యను కోల్పోయినా, బిడ్డను చూసుకుంటూ జీవితాన్ని కొనసాగిస్తాడు. ఈ బిడ్డే కథానాయకుడు అభిమన్యు (కిరీటి రెడ్డి). చిన్ననాటి నుంచే సమాజంలోని అసమానతలపై తిరగబడే వ్యక్తిగా ఎదుగుతాడు. అందులోనే శృతి (శ్రీలీల) అనే యువతిని ప్రేమిస్తాడు. ఈ ప్రేమ, కుటుంబ సంబంధాలు, సమాజంతో పోరాటం అన్నీ కలిపి కథ నడుస్తుంది. ప్రచారచిత్రాల్లో ఈ సినిమా టీజర్, ట్రైలర్ చూసినప్పుడు ఆ ఏముందిలే రొటీన్ లవ్‌స్టోరీ అంతకంటే ఏముంటుంది కొత్తగా అన్న మాట ఎక్కువ వినిపించింది. నిజానికి అదే ఈ సినిమాకి ప్రధాన బలం అయింది. ఎలాంటి అంచనాలు లేకుండా కొత్త హీరో ఏం చేస్తాడో చూద్దామనే ఆలోచనతోనే ఎక్కువమంది ఆడియన్స్ థియేటర్‌కి వెళ్లారు. వారిని "జూనియర్" అన్ని విధాలుగా సాటిస్‌ఫై చేశాడు. ముఖ్యంగా ప్రచారచిత్రాల్లో కనిపించని ఎమోషన్ జూనియర్‌లో ఉంది. ఫస్టాఫ్ కాస్త పడుతూ లేస్తూ సరదాగా సాగిపోతుంది. కానీ ఇంటర్వెల్ బ్లాక్‌తో సినిమా సెకండాఫ్‌కి మంచి అంచనాలతో ప్రేక్షకుడికి స్వాగతం పలికారు. ఆ అంచనాల్ని ఎక్కడా తగ్గించకుండా సెకండాఫ్ ఉంది.

# ఎగ్ తడాకా మసాలా రెసిపీ



**జూలై18కావలసిన పదార్థాలు:**పెసలు-పావుకప్పు, ననగపప్పు - పావు కప్పు,గుడ్లు - 2,నూనె - పావు కప్పు,వెన్న-1 టేబుల్ స్పూను,ఉప్పు- తగినంత,బిర్యానీ ఆకు - 1,వెల్లుల్లి తరుగు - 1/3 చెంచా అల్లం తరుగు-1 చెంచా,పచ్చిమిర్చి - 2 (సన్నగా కట్ చేయాలి),టొమాటో - 1 (చిన్న ముక్కలుగా కోయాలి),కారం-1చెంచా,పసుపు-అర చెంచా జీలకర్ర పొడి - అర చెంచా,ధనియాల పొడి-1చెంచా,గరంమసాలా-అరచెంచా,కస్తూరీమెంతో-1చెంచా .తయారీ విధానం: పప్పుల్ని మూడుగంటల ముందు నానబెట్టుకుని ఆ తరువాత సరిపడా నీళ్లు పోసి మూడు కూతలు వచ్చేవరకూ ఉడికించుకోవాలి. అలాగే గుడ్లసొనను ఓ గిన్నెలో తీసుకుని చిటికెడు ఉప్పు వేసి గిలకొట్టుకుని చెంచా నూనెలో ఆమ్లెట్ మాదిరి వేసుకుని ఆ తరువాత ముక్కల్లా కోసుకోవాలి. ఇప్పుడు స్టవ్మీద కడాయిని పెట్టి.. మిగిలిన నూనె, వెన్న వేయాలి. ఇందులో ఉల్లిపాయ ముక్కలు వేయించుకుని, అల్లం తరుగు, వెల్లుల్లి తరుగు, పచ్చిమిర్చి ముక్కలు వేయాలి. అవి కూడా వేగాక పసుపు, తగినంత ఉప్పు, టొమాటో ముక్కలు, జీలకర్రపొడి, దనియాలపొడి, గరం మసాలా వేసి కలపాలి. టొమాటో ముక్కలు మగ్గాక కాసిన్ని నీళ్లు పోసి.. ఉడికించిన పప్పు వేసి కలపాలి. రెండు నిమిషాలయ్యాక గుడ్డు(మిశ్రమం, కసూరీమేథీ వేసి బాగా కలిపి స్టవ్ కట్టేయాలి.

# ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న విజయ్ దేవరకొండ



**జూలై18,విజయ్ దేవరకొండ** ఆరోగ్య పరిస్థితిపై అభిమానుల ఆందోళన యంగ్ హీరో విజయ్‌దేవరకొండ ఆసుపత్రిపాలయ్యారు. ప్రస్తుతం యూత్‌లో మంచిక్రేజ్ ఉన్న ఆయనకు డెంగీజ్వరం సోకినట్లు సమాచారం. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఆయన చికిత్స పొందుతున్నారు. ఈ వార్త సోషల్ మీడియాలో వేగంగా వ్యాపించడంతో, విజయ్ దేవరకొండ అభిమానులు తీవ్రఆందోళనకు గురవుతున్నారు. తవ ఎఅభిమాన హీరో త్వరగా కోలుకోవాలని, ఆరోగ్యంగా తిరిగి రావాలని వారు ప్రార్థనలు చేస్తున్నారు. విజయ్ ఆసుపత్రిలో చేరడం, డెంగీతో బాధపడుతున్నారనే విషయం విజయ్ సన్నిహితులు, అభిమానులకు పెద్దషాక్ గా మారింది. ఆయన ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు అప్డేట్స్ కోసం ఎదురుచూస్తున్నారు. విజయ్ దేవరకొండ సినిమాల విషయానికి వస్తే, ఆయన తాజా చిత్రం కింగ్ డమ్ ఈ నెల 31న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. కింగ్ డమ్ లో విజయ్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటించగా, సత్యదేవ్ ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు.

# స్వర్ణ దేవాలయంపై పేలుళ్ల బెదిరింపు కేసులో శుభం దూబే అరెస్ట్

**జూలై18,**పంజాబ్‌లోని అమృత్‌సర్ పట్టణంలో ఉన్న స్వర్ణ దేవాలయానికి ఈ మధ్య ఓ ప్రమాదకరమైన బెదిరింపు మెయిల్ వచ్చింది. ఈమెయిల్స్‌లో దేవాలయాన్ని పేల్చివేస్తామంటూ హెచ్చరికలు వచ్చాయి. స్వర్ణ దేవాలయాన్ని పేల్చివేస్తామంటూ వస్తున్న బెదిరింపులకు చెందిన కేసులో పోలీసులు ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను అరెస్టు చేశారు. బెదిరింపు ఈమెయిల్స్ చేసిన అనుమానితుడిని శుభం దూబేగా గుర్తించారు. స్వర్ణ దేవాలయంపై పేలుళ్ల బెదిరింపు కేసులో శుభం దూబే అరెస్ట్ స్వర్ణ దేవాలయంపై పేలుళ్ల బెదిరింపు కేసులో శుభం దూబే అరెస్ట్ అతని స్వస్థలం ఫరిదాబాద్. పోలీసు కమీషనర్ గురుప్రీత్ సింగ్ బుల్లార్ దీనిపై



ప్రకటన చేశారు. పాక్షికంగా సక్సెస్ సాధించినట్లు ఆయన చెప్పారు. ప్రశ్నించే నిమిత్తం అతన్ని కస్టడీలోకి తీసుకున్నట్లు కమీషన్ వెల్లడించారు. దూబేకు చెందిన ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్లను సీజ్ చేశారు. వాటిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. జూలై 14వ తేదీ నుంచి శిరోమని గురుద్వారా ప్రబందక్ కమిటీకి ఆరు సార్లు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. గోల్డెన్ టెంపుల్‌ను పేల్చివేస్తామని బెదిరించారు. ఈ నేపథ్యంలో పోలీసులు భద్రతను పెంచారు. ఈ కేసు విచారణ కేంద్ర దర్యాప్తు సంస్థలు కూడా భాగస్వామ్యమైనట్లు బుల్లార్ తెలిపారు. కొన్ని సాఫ్ట్‌వేర్ కంపెనీలతో అనుమానితుడికి లింకు ఉన్నట్లు తెలుస్తోంది.